ల‌ద్దాఖ్‌లో తొలి

## రాతి చెక్‌డ్యామ్..

నీటిమట్టం పెరుగుదల




మావోయిస్టుల దాడి కేసులో

## 10 మందికి కోర్టు దోష నిర్ధారణ





# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 | సంచిక:16 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | ఆదివారం 6 సెప్టెంబర్ , 2026 | పేజీలు:12 | వెల:10రూ/-


ఉత్తమ ఉపాధ్యాయులకు

## రాష్ట్రపతి ఘన సత్కారం



న్యూఢిల్లీ : లోక్ కల్యాణ్ మార్గ్‌లో తన నివాసంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలతో ప్రధాని మోడి శనివారం ఆత్మీయంగా సమావేశమయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ... దేశవ్యాప్తంగా విశేష సేవలు అందించి జాతీయ పురస్కా రాలకు ఎంపికైన ఉపాధ్యాయులతో ఆయఓన ముఖాముఖి మాట్లాడారు. ఇదిలా ఉండగా ... నేడు దేశ వ్యాప్తంగా 48 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అం దచేయనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ అవార్డులను ప్రదానం చేయ నున్నారు. నేడు ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మంచి పని తీరు కనపరిచిన ఉపాధ్యాయు లను ఎంపిక చేశారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ నుంచి ఒక్కో టీచర్‌కు అవా ర్డులు అందచేయనున్నారు. రాష్ట్రపతి భవన్ లో జరిగే ఈ కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా ఎంపికయిన ఉపాధ్యాయులు హాజరుకానున్నారు.


వివరాలు2లో..



ఉపాధ్యాయుల ఘనతకు

# ప్రధాని ప్రశంసలు

### స్క్రీన్ టైమ్ తగ్గేలా చూడడం చాలా అవసరం

### విద్యార్థులను అప్ డేట్ చేయాలి

### విద్యార్థుల కల సాకారానికి టీచర్ల పాత్ర కీలకం



న్యూఢిల్లీ: ఉపాధ్యాయ దినోత్సవం 2026) సందర్భంగా టీచర్లతో ప్రధాని నరేంద్ర మోదీసమావేశం అయ్యారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారితో ప్రధాని ముచ్చటించారు. ఈ నేపథ్యంలో టీచర్లకు నరేంద్ర మోదీ కీలక సూచనలు చేశారు. విద్యార్థులకుచదువుతో పాటు క్రీడలు చాలా ముఖ్యమని సూచించారు. స్క్రీన్ టైమ్‌తగ్గేలా చూడటం చాలా అవసరమని పేర్కొన్నారు. నూతన సాంకేతికలపై ఎప్పటికప్పుడు విద్యార్థులను అప్ డేట్ చేయాలని పిలుపునిచ్చారు. బోధనతో విద్యార్థుల్లో చాలా మార్పు తీసుకురావచ్చన్నారు. చదువుతో పాటు డ్రగ్స్ వాడకంపై(ణతీబస్త ఖఎబంవ) అవగాహన కల్పించడం అత్యంత అవసరమని దిశానిర్దేశం చేశారు.జాతీయ పురస్కార గ్రహీత అయిన ఒక ఉపాధ్యాయుడితో సంభాషిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇలా అన్నారు. "స్క్రీన్ టైమ్ ఇప్పుడు ఒక రకమైన వ్యసనంగా మారింది. నాకు ఒక ఆలోచన వచ్చింది. ఒకవేళ పిల్లలు క్రీడలపై, అంటే వీడియో గేమ్‌లపై కాదు, మైదానంలో ఆడే నిజమైన ఆటపై, తీవ్రమైన ఆసక్తి చూపడం ప్రారంభిస్తే, వారు క్రమంగా ఆ వ్యసనం నుండి విముక్తి పొందవచ్చు. ఈ


వివరాలు2లో..


ఇరాన్‌పై ట్రంప్ కీలక వ్యాఖ్యలు..

## యుద్ధం 'చిన్న విషయమే'



### ఇరాన్ తో జరిగింది సైనిక ఘర్షణ

### 18 మంది సైనికులే ప్రాణాలు కోల్పోయారు

వాషింగ్టన్: ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరల పెరుగుదలకు, 18 మంది అమెరికన్ సైనికుల మరణాలకు కారణమైన ఆరు నెలల సుదీర్ఘ సంఘర్షణనుతక్కువ చేసి చూపే తాజా ప్రయత్నంలో భాగంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ యుద్ధాన్ని అల్పమైన విషయం గా అభివర్ణించారు.యుద్ధంలో ఇప్పటివరకు 18 మంది అమెరికా సైనికులుమాత్రమే ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. దాడులతో ఇరాన్ అణు కార్యక్రమాన్నిసమర్థవంతంగా అడ్డుకోగలిగామని స్పష్టం చేశారు. ఇరాన్


వివరాలు2లో..


## కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్‌పై కేంద్రం కీలక ప్రకటన



### కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్‌కు స్పందన లేదన్న వార్తల్లో నిజం లేదన్న కేంద్రం

### ఆరోపణలను ఖండించిన కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ

### ఇప్పటికే టీఎఫ్ఎల్, ఎన్‌టీపీసీల నుంచి దరఖాస్తులు వచ్చాయని వెల్లడి

### 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గు గ్యాసిఫికేషన్ లక్ష్యం

దేశంలో కోల్ గ్యాసిఫికేషన్ పథకానికి ఆదరణ కరవైందంటూ వస్తున్న కథనాలను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. రూ. 37,500 కోట్ల ప్రోత్సాహకాలతో కూడిన ఈ పథకానికి ఒక్క దరఖాస్తు కూడా రాలేదన్న ప్రచారాన్ని కేంద్రం


వివరాలు2లో..


# విద్యాశాఖలో మార్పులకు పెద్దపీట

### సర్వేపల్లి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం

### ఉపాధ్యాయులు ధర్నా చేస్తే బాధ కలిగింది



కొడంగల్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికారాబాద్ జిల్లా కొడంగల్ లో పర్యటిస్తున్నారు. కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఉపాధ్యాయ బృందంతో సీఎం రేవంత్ రెడ్డి గ్రూప్ ఫోటో దిగారు. కొడంగల్ లో ఉత్తమ ఉపాధ్యాయులను ముఖ్యమంత్రి సత్కరించారు. కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.... ఉపాధ్యాయులపై నమ్మకంతో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని తెలిపారు. సాంకేతిక విద్యకు సంబంధించి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని హామీ ఇచ్చారు. సర్వేపల్లి రాధాకృష్ణన్‌గురించి అందరికీ సంపూర్ణమైన అవగాహన ఉందన్నారు. తల్లిదండ్రులతో పాటు సమానంగా పిల్లల భవిష్యత్తుకు పునాది వేసేది ఉపాధ్యాయులే అని కొనియాడారు. పిల్లల భవిష్యత్తు తరగతి గదిలోని ఉపాధ్యాయుల చేతిలోనే ఉంటుందని తెలిపారు. తెలంగాణలో 88 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని, ఉన్నత స్థానాల్లో ఉన్నవారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నవారే ఉన్నారని వెల్లడించారు. విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకువస్తున్నామని సూచించారుతాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే(+శీజవతీఅవవత్ ంఎష్ట్రశీశ్రీ) చదువుకున్నానని పేర్కొన్నారు. ఇటీవల ఇందిరాపార్క్ దగ్గర ఉపాధ్యాయులు ధర్నా చేస్తే బాధ కలిగిందని సూచించారు. చాలా కాలం పెండింగ్ లో ఉన్న పదోన్నతులను తాను పూర్తిచేశానని చెప్పొకొచ్చారు. టీచర్ల బదిలీ విషయంలో కూడా చాలా జాగ్రత్తగా ఉన్నానని తెలిపారు. 315 జీవో ద్వారా చాలా సమస్యలు పరిష్కరించామన్నారు. విద్యాశాఖ కమిషన్‌ద్వారా చాలా సమస్యలు పరిష్కరిస్తున్నామని స్పష్టం చేశారు. గత పదేళ్లలో ఒకే కుటుంబం 7.50 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారని ఆరోపించారు. తాను బాధ్యత తీసుకున్న తర్వాత 55 రోజుల్లోనే 10 వేల మంది టీచర్లను అందించామన్నారు. తెలంగాణ పితామహుడు కేకే కమిటీ ద్వారా సంస్కరణలు తీసుకొస్తున్నామన్నారు. ప్రతినెల ఒకటో తారీఖు రోజే జీతం అందిస్తున్నామని వెల్లడించారు. కాంగ్రెస్ సర్కార్ వచ్చిన వెంటనే పీఆర్సీ సమస్య కూడా పరిష్కారించామన్నారు. విదేశాల్లో ఉన్న విద్యావిధానాన్ని పరిశీలించాలని టీచర్లను విదేశాలను పంపామన్నారు. ఉపాధ్యాయుల సేవలను తక్కువ చేసి చూడాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదని సీఎం తేల్చిచెప్పారు.

# ఉద్యోగులకు గుడ్‌న్యూస్.



### పి.ఆర్.సి.కి చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్

### ఉద్యోగ సంఘాలతో సీఎం చంద్రబాబు సమావేశం

### పలు కీలక డిమాండ్లకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం

### 12వ పీఆర్సీ ఏర్పాటుకు, రెండు డీఏల విడుదలకు అంగీకారం

### సరెండర్ లీవులు, అదనపు పెన్షన్ క్వాంటంపై కీలక నిర్ణయాలు

### ప్రభుత్వంపై ఏటా రూ. 2880 కోట్ల అదనపు భారం

అమరావతి: ఏపీలో ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. వేతన సవరణ సంఘం (పీఆర్సీ) ఏర్పాటుతో పాటు మరికొన్ని సమస్యలను పరిష్కరించేందుకు సీఎం చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఉద్యోగ సంఘాల నేతలతో నిర్వహించిన సమావేశంలో వివిధ అంశాలపై సీఎం చర్చించారు. అక్టోబర్ 1 నుంచి రెండు డీఏలు చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. 2022 నాటి సరెండర్ లీవ్‌లు జనవరిలో ఇవ్వాలని నిర్ణయించింది. అనంతరం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ వివరాలు వెల్లడించారు. 'సీఈవో సీఎం'గా కంటే నీటిని అందించిన నేతగా గుర్తుండాలనుకుంటున్నా: చంద్రబాబుసీఎం చంద్రబాబుతో


వివరాలు2లో..


నేపాల్‌లో విషాదం..

## మృతుల సంఖ్య 1,344



ఖాట్మండు: ఆకస్మిక వరదలు నేపాల్ ను అతలాకుతలం చేశాయి. నేపాల్‌లో సంభవించిన తీవ్రమైన ఆకస్మిక వరదల కారణంగా మరణించిన వారి సంఖ్య శనివారం నాటికి 1,344కు చేరింది. వరద ప్రభావిత ప్రాంతాల నుంచి మరికొన్ని మృతదేహాలను వెలికితీసినట్లు, అదే సమయంలో వేలాది మంది ఇంకా గల్లంతయ్యారని పోలీసులు వెల్లడించారు. నేపాల్ పోలీసులువిడుదల


వివరాలు2లో..


ఏపీలో మరో 3 డీఎస్సీలు..

# లోకేశ్ కీలక హామీ



విజయవాడ: డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి తేడా తెలియనివారు తమపై విమర్శలు చేస్తున్నారని మంత్రి నారా లోకేశ్ అన్నారు. విజయవాడ ఏ కన్వెన్షన్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ దినోత్సవంలో లోకేశ్ మాట్లాడారు. "కాయలున్న చెట్టుకే రాళ్లదెబ్బలు డీఎస్సీలు


వివరాలు2లో..


## 13 జెడ్పీల స్థానంలో 28 జిల్లా పరిషత్‌లు




అమరావతి:ఆంధ్రప్రదేశ్ లో స్థానిక ఎన్నికల నిర్వహణ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జడ్పీల పునర్విభజన ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. జిల్లాల పునర్విభజనకు అనుగుణంగా కొత్తగా జిల్లా పరిషత్‌లను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ


వివరాలు2లో..

### ఉపాధ్యాయుల
## ఘనతకు ప్రధాని ప్రశంసలు

మొదటి పేజి తరువాయి

నేపథ్యంలో, మనం పిల్లలను సృజనాత్మక కార్యకలాపాలలో ఎంత ఎక్కువగా నిమగ్నం చేస్తే, దానిని ప్రోత్సహించే కార్యక్రమాలను రూపొందించడాన్ని మనం అంతగా అలవాటు చేసుకోవాలి" అని ఆయన పేర్కొన్నారు. కొన్ని ప్రధాన నగరాలు లేదా విశ్వవిద్యాలయాలలో వెలుగులోకి వచ్చిన మాదకద్రవ్యాల సమస్య విషయానికి వస్తే, తరచుగా అవగాహన లోపిస్తుందన్నారు. కొన్నిసార్లు ఎటువంటి వివరణ లేకుండానే నిబంధనలను విధిస్తారని ప్రధాని తెలిపారు. నేటి ఉపాధ్యాయులు దీని చుట్టూ ఉన్న పరిణామాలు , భయాల గురించి నిరంతరం తెలుసుకుంటూ ఉండాలని సూచించారు. అటువంటి చర్యలు పిల్లలలో ఏవైనా ప్రవర్తనా మార్పులకు కారణమవుతున్నాయో లేదో గమనించాలని కోరారు. నేను మీ అందరితో మాట్లాడుతున్నాను, కానీ మొత్తం విద్యా సమాజానికి కూడా ఒక సందేశం ఇవ్వాలనుకుంటున్నానని ఆయన స్పష్టం చేశారు. మనం పాఠ్యపుస్తకాలు, దాటి పిల్లల జీవి తాలతో నిజంగా మమేకం కావాలపిలుపునిచ్చిన ప్రధాని మోదీ మ నం బాల్యాన్ని అంతరించిపోనివ్వకూడదన్నారు. విద్యార్థుల బాల్యాన్ని పరిరక్షించడానికి ఉపాధ్యాయులే సమర్థులని కొనియాడారు.

### ఉత్తమ ఉపాధ్యాయులకు రాష్ట్రపతి ఘన సత్కారం

మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమంలో .... ప్రతి అవార్డు గ్రహీతకు సంబంధించిన అద్భుతమైన కృషిని తెలియజేసే లఘు డాక్యుమెంటరీలను కూడా ప్రదర్శిస్తారు. ఉపాధ్యాయ దినోత్సవానికి ముందు రోజున రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులకు కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఒక సందేశంలో ఆమె ఇలా పేర్కొన్నారు. "ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న మన ఉపాధ్యాయులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. గొప్ప రచయిత, తత్వవేత్త అయిన భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆయన ఒక అసాధారణ ఉపాధ్యాయుడు కూడా. ఈ సందర్భంగా ఆయనకు నా వినయపూర్వక నివాళులు అర్పిస్తున్నాను. " ఉపాధ్యాయులు తమ మార్గదర్శకత్వం, సలహాల ద్వారా ప్రతిభను పెంపొందించడంలోనూ, వ్యక్తిత్వాన్ని బలోపేతం చేయడంలోనూ కీలక పాత్ర పోషిస్తారని రాష్ట్రపతి అన్నారు. విద్యార్థులను మంచి మనుషులుగా తీర్చిదిద్దడం వారి కర్తవ్యం అని ఆమె చెప్పారు. అంకితభావం, శ్రద్ధ కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులలోని విశిష్ట సామర్థ్యాన్ని గుర్తించి, వారికి స్ఫూర్తిగా నిలుస్తూ, ఉన్నత ప్రమాణాల కోసం కృషి చేసేలా ప్రోత్సహించగలరని ఆమె తెలిపారు. ఉపాధ్యాయులు తమ జ్ఞానాన్ని నిరంతరం నవీకరించుకోవాలని, సాంకేతికతను స్వీకరించాలని, వినూత్న బోధనా పద్ధతులను అవలంబించాలని రాష్ట్రపతి కోరారు. వారు విద్యార్థులలో స్వతంత్ర ఆలోచనను ప్రోత్సహించి, పరిశోధనా స్ఫూర్తిని పెంపొందించాలని సూచించారు.

## లద్దాఖ్‌లో తొలి రాతి చెక్‌డ్యామ్.

సింధూ నదీ జలాలను సమర్థంగా వినియోగించుకునేందుకు లద్దాఖ్‌లోని ఉప్షీ ప్రాంతంలో భారత్ తొలి రాతి చెక్‌డ్యామ్‌ను నిర్మించింది. సిమెంట్‌ను వినియోగించకుండా రాతితో చేపట్టిన ఈ నిర్మాణంతో నదిలో నీటిమట్టం దాదాపు 10 అడుగుల మేర పెరిగింది. దీంతో చాలాకాలంగా నీటి కొరత ఎదుర్కొంటున్న స్థానిక గ్రామాలకు సాగునీరు అందే అవకాశం సుగమమైంది. ఈ చెక్ డ్యామ్ సుమారు 40 మిలియన్ లీటర్ల నీటిని నిల్వ చేసే సామర్థ్యం కలిగి ఉంది. ఈ ప్రాంతంలో అత్యంత లోతులో సింధూ నది ప్రవహిస్తుండటంతో గతంలో నీటిని పైకి తోడటం రైతులకు కష్టంగా ఉండేది. ఈ నిర్మాణంతో ఉపశమనం లభించినట్లయ్యింది. ఇక, సరిహద్దు ప్రాంతాల్లో నీటి వినియోగాన్ని పెంచే దిశగా లద్దాఖ్ యంత్రాంగం మరిన్ని చర్యలకు సిద్ధమైంది. మరో 36 చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖకు ప్రతిపాదనలు పంపింది. లేహ్‌లో 7 రాక్ చెక్ డ్యామ్‌లు, కార్గిల్ రీజియన్‌లో 29 చెక్‌డ్యామ్‌లు నిర్మించాలని ప్రతిపాదించింది. వీటి అంచనా వ్యయం రూ.56 కోట్లకు పైగా ఉంది. ఈ ప్రాజెక్టులు పూర్తయితే నీటిని స్థానికంగా నిల్వ చేసుకునే సామర్థ్యం పెరుగుతుంది. పాక్‌తో సింధు జలాల ఒప్పందం అమలును పూర్తిగా నిలిపివేసిన వేళ ఈ నిర్మాణాలకు ప్రాధాన్యం ఏర్పడింది.

### మావోయిస్టుల దాడి కేసులో
## 10 మందికి కోర్టు దోష నిర్ధారణ

ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో పదమూడేళ్ల క్రితం మావోయిస్టులు జరిపిన దాడిలో (ఝీశీఆర్ ఘ్ఖుఎ 2013) కాంగ్రెస్ నేతలు సహా 29 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ కేసు విచారణ పూర్తి చేసిన ప్రత్యేక ఎన్ఐఏ కోర్టు.. పది మందిని దోషులుగా తేలుస్తూ తీర్పు వెలువరిచింది. వీరిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. వీరందరికీ సెప్టెంబర్ 16న న్యాయస్థానం శిక్ష ఖరారు చేయనుంది. విచారణ సమయంలో దాదాపు 101 మంది సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసినట్లు న్యాయస్థానం వెల్లడించింది. లద్దాఖ్‌లో భారత్ తొలి రాతి చెక్ డ్యామ్.. పెరిగిన నీటిమట్టంబస్తర్ జిల్లాలోని ఝీరాం వ్యాలీలో (జీష్ట్రఅత్ఝుఎ ఝశ్రీశ్రీవఎ) 2013లో కాంగ్రెస్ పరివర్తన్ ర్యాలీ నిర్వహించింది. ఆ సభను లక్ష్యంగా చేసుకొన్న మావోయిస్టులు మెరుపు దాడి చేశారు. ఆ ఘటనలో కాంగ్రెస్ నేతలు, భద్రతా సిబ్బంది, సామాన్యులు సహా 29 మంది మృతి చెందారు. మరో 30 మంది గాయాలపాలయ్యారు. కాంగ్రెస్ రాష్ట్ర అగ్ర నాయకత్వం తీవ్రంగా నష్టపోయింది. నాటి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు నంద్‌కుమార్ పటేల్, ఆయన కుమారుడు దినేశ్, అసెంబ్లీలో మాజీ విపక్ష నేత మహేంద్ర కర్మా, కేంద్ర మాజీ మంత్రి విద్యా చరణ్ శుక్లా, సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఉదయ్ ముదియార్ తదితరులు ప్రాణాలు కోల్పోయిన వారిలో ఉన్నారు. అయితే, ఈ తీర్పును ఉన్నత న్యాయస్థానంలో అప్పీల్ చేస్తామని డిఫెన్స్ లాయర్ పేర్కొన్నారు.

# సహారాన్‌పూర్ మసీదును కూల్చివేసిన యోగి ప్రభుత్వం

లక్నో : సహారాన్‌పూర్‌లోని జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయంలోని ఒక మసీదును యోగి ప్రభుత్వం శనివారం కూల్చివేసింది. సబ్ డివిజినల్ మెజిస్ట్రేట్ (ఎస్‌డిఎం), సిటీ మేజిస్ట్రేట్‌తో పాటు భారీ పోలీసుల మధ్య శనివారం అధికారులు మసీదును కూల్చివేశారు. సిటీ మేజిస్ట్రేట్ కోర్టు గత నెలలో ఆ మసీదును అక్రమమైనదిగా ప్రకటించి, దానిని కూల్చివేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఘటనా స్థలానికి వెళ్లకుండా కైరానా ఎంపి ఇక్రా హసన్‌ను పోలీసులు గృహనిర్బంధం విధించారు. సహారాన్‌పూర్ వెళ్లేందుకు సిద్ధమవుతుండగా, భారీగా పోలీసులు తన నివాసానికి చేరుకున్నారని, తనను అడ్డుకున్నారని ఆమె తెలిపారు. 2027 అసెంబ్లీ ఎన్నికల ముందు రాష్ట్రంలో మత ఉద్రిక్తతలు రెచ్చగొట్టేందుకు బిజెపి యత్నిస్తోందని సమాజ్‌వాది పార్టీ (ఎస్‌పి) ఆగ్రహం వ్యక్తం చేసింది. స్థానిక ఎమ్మెల్యే, ఇతరులతో పాటు తమ ఎంపిని గృహనిర్బంధంలో ఉంచినట్లు తమకు సమాచారం అందిందని అన్నారు. బిజెపి రాజ్యాంగ హక్కులను కాలరాస్తోందని ఎస్‌పి సీనియర్ నేత, ఘాజీపూర్ ఎంపి అఫ్జల్ అన్సారీ పేర్కొన్నారు. ఒక ఎంపిపై గృహనిర్బంధం విధించడం కన్నా పెద్ద ముప్పు మరొకటి ఉండదని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయికి



వెళ్లి ప్రజలతో మాట్లాడి, సమస్యలను పరిష్కరించడం ప్రజాప్రతినిధి బాధ్యతఅని, ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య ప్రజాస్వామ్య విరుద్ధమైనదని అన్నారు. 2027 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో మతపరమైన ప్రాతిపదికన రాష్ట్రంలో అశాంతిని రేకెత్తించేందుకు బిజెపి నిరంతరం యత్నిస్తోందని అన్నారు.

# అమరావతిలో ట్రంక్, ఎల్పీఎస్ జోన్లలో నిర్మాణాల పరిశీలన



తుళ్లూరు (అమరావతి) : రాజధాని అమరావతిలో నిర్దేశిత గడువులోగా నిర్మాణ పనులు పూర్తికావాలని అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) ఛైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డి.లక్ష్మీపార్థసారథి అధికారులను ఆదేశించారు. శనివారం రాజధానిలో ఏడీసీ చేపడుతున్న ట్రంక్ రహదార్లు, ఎల్పీఎస్ జోన్ల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉండవల్లి, పెనుమాక గ్రామాల వద్ద కొండవీటివాగులో 3.75 కి.మీ.ల మేర జరుగుతున్న వరద నియంత్రణ పనులను పరిశీలించారు. రానున్న వారం రోజుల్లో నూరుశాతం లక్ష్యాలను చేరుకోవాలని చీఫ్ ఇంజినీరు బి.నరసింహమూర్తిని ఆదేశించారు. అదేవిధంగా ఈ–6 రోడ్డు వెలగపూడి నుంచి అనంతవరం వరకు జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించి ఇది వీఐపీ మార్గం కావడంతో పనులను త్వరితగతిన పూర్తిచేయాలని,కనెక్టివిటీ రోడ్ల నిర్మాణాలలో ఎక్కడా అవాంతరాలు లేకుండా చూడాలన్నారు. ఎన్–9 రోడ్డులోని సైక్లింగ్,వాకింగ్ ట్రాక్‌లకు రంగులు వేయడంతో ఆకర్షణీయంగా ఉండడాన్ని పరిశీలించి అధికారులకు మరికొన్ని సూచనలు చేశారు.రాజధాని రైతులకు అభివృద్ధి చేసి ఇస్తున్న ఎల్ పిఎస్ లే అవుట్లలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూశారు. ఇందులో ముఖ్యంగా జోన్ - 9లో (బ్లాక్ - 6), జోన్ 5–సిలో(బ్లాక్–4) పనులను పరిశీలించారు. ఇక్కడ జరుగుతున్న నిర్మాణాల గురించి చీఫ్ ఇంజినీరు సీహెచ్.ధనుంజయ సీఎండీ కి వివరించారు. ఈ పర్యటనలో ఏడీసీ ఇంజినీరింగ్ విభాగాల అధికారులు ఉన్నారు.

# భూములు దోచుకోవడానికే 22ఏ

**కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం ఒకటే.. భూములు అమ్మడం**
**భూములు అమ్మకపోతే ప్రభుత్వం నడవలేని పరిస్థితి**
**అన్ని భూములపై సీఎం రేవంత్ కన్నేశారు**
**రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం భూములు అమ్మడమే**
**కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రజాస్వామ్యంలో ఉందా?**



హైదరాబాద్: తెలంగాణ రాజకీయాలు కాక పుట్టిస్తున్నాయి. బీఆర్ఎస్ "యువ సమరభేరి" చేస్తుంటే, బీజేపీ రైతుల సమస్యలపై పోరుబాటకు దిగింది. ఇందిరా పార్క్ దగ్గర బీజేఎ మహాధర్నా చేస్తోంది. నిషేధిత భూములపై బీజేపీ నేతలు గళమెత్తారు. మహాధర్నాలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డిమాట్లాడుతూ... భూములు దోచుకోవడానికే 22ఏ తీసుకొచ్చారని ఆరోపించారు. 22ఏ(22ూ) కింద తమ భూములు ఉన్నాయని చాలామందికి తెలియదన్నారు. ధరణి పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలా దోచుకుందో అందిరికీ తెలుసన్నారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ దోచుకుంటోందన్నారు. అన్ని రకాల అనుమతులు ఉన్న భూములను 22ఏలో పెట్టారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రాన్ని స్థిరాస్తి వ్యాపారంగా మార్చారని ఆరోపించారు.కేసీఆం లాగే రేవంత్ రెడ్డి కూడా భూములను అమ్మే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం ఒకటే.. భూములు అమ్మడం అన్నారు. భూములు అమ్మకపోతే ప్రభుత్వం నడవలేని పరిస్థితి ఉందని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. వక్ఫ్ భూములపైతప్ప అన్ని భూములపై సీఎం రేవంత్ రెడ్డి కన్నేశారని ఆరోపించారు. రాష్ట్రాన్ని ఆర్ఆర్ రియల్ ఎస్టేటసంస్థగా మార్చారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా తెలంగాణలో భూములు అమ్మాలి.. డిల్లీలోని కాంగ్రెస్ కు ఇవ్వాలన్నారు. ఉద్యోగులకు జీతాలు, రిటైర్ మెంట్ ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వలేని పరిస్థితికి వచ్చారని చెప్పారు. 60 లక్షల ఎకరాలకు పైగా భూమిని 22ఏలో పెట్టారని చెప్పారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రజాస్వామ్యంలో ఉందా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులను(జశీఅస్త్రీవంం శ్రీఝఎవతీం), అధికారులను హెచ్చరిస్తున్నా.. మీరు దోచుకున్న ప్రతి రూపాయి వసూలు చేసి ప్రజలకు పంచుతామన్నారు. బీఆర్ఎస్ లాగే కాంగ్రెస్ కూడా 30 శాతం కమీషన్ అడుగుతోందన్నారు. కమీషన్ల కోసమే ప్రజల భూములను నిషేధిత జాబితాలో పెట్టినట్లు కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# వంద పడకల దవాఖానను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: నల్గొండ జిల్లాదలోని నకిరేకల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిశనివారం పర్యటించారు. నకిరేకల్ లో రూ.345 కోట్లతో 12 రకాల అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. అంతేకాకుండా రూ.32 కోట్లతో నిర్మించిన వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి(100 ని ప్రారంభించినంతరం దవాఖాన మొత్తం తిరిగి పరిశీలించారు.

ఆసుపత్రిలో అందించబోయే సేవల గురించి ముఖ్యమంత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు, సమీకృత మండల కార్యాలయాల సముదాయ నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన రేవంత్ రెడ్డి నకిరేకల్ లోని రాజీవ్ గాంధీ మినీ స్టేడియంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు.

# 13 జెడ్పీల స్థానంలో 28 జిల్లా పరిషత్‌లు

మొదటి పేజి తరువాయి

ఉత్తర్వులతో గతంలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన కొనసాగిన 13 జడ్పీల స్థానంలో 28 జెడ్పీలు అందుబాటులోకి రానున్నాయి. కొత్తగా రూపుదిద్దుకున్న మార్కాపురం, పోలవరం తదితర ప్రాంతాలకు సైతం ప్రత్యేకంగా జిల్లా పరిషత్‌లను మంజూరు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పాలనా సౌలభ్యం, ప్రజలకు ప్రభుత్వ ఫలాలు మరింత చేరువయ్యేలా ఈ మార్పులు జరిగాయికొత్త జిల్లా పరిషత్‌ల సమర్థవంతమైన నిర్వహణపై అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. అదనంగా 15 జెడ్పీ సీఈవో పోస్టులతో పాటు మరో 15 డిప్యూటీ సీఈవో పోస్టుల మంజూరుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మొత్తంగా ఈ పరిపాలనా మార్పుల కోసం 30 కీలక ఉన్నత స్థాయి అధికారుల పోస్టులను కొత్తగా కేటాయించేలా ప్రణాళికలు రూపొందించారుప్రస్తుతం కొనసాగుతున్న జిల్లా పరిషత్ పాలకవర్గాల పదవీకాలం ఈ నెల 24తో ముగియనుంది. పాలకవర్గాల గడువు పూర్తి కాగానే ఈ నూతన 28 జెడ్పీల వ్యవస్థ పూర్తి స్థాయిలో అమల్లోకి వస్తుంది. ఈ మేరకు రాష్ట్రంలోని దాదాపు 660 మండలాలను నూతనంగా ఏర్పడిన జెడ్పీల పరిధిలోకి మ్యాపింగ్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయిఇక ఉద్యోగుల సర్దుబాటు విషయంలోనూ ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది. అదనపు సిబ్బంది నియామకాలకు బదులుగా, ప్రస్తుత పనిభారం ఆధారంగా అందుబాటులో ఉన్న సిబ్బందినే కొత్త జెడ్పీలకు కేటాయించి సర్దుబాటు చేయాలని భావిస్తున్నది. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేలోగా ఈ జడ్పీల పునర్విభజన, మ్యాపింగ్ ప్రక్రియను పూర్తిగా ముగించాలని ప్రభుత్వం భావిస్తోంది.

## ఇరాన్‌పై ట్రంప్ కీలక వ్యాఖ్యలు..
## యుద్ధం 'చిన్న విషయమే'

మొదటి పేజి తరువాయి

చేతికి అణ్వాయుధాలు చిక్కకుండా చేయడమే అమెరికా ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. "చాలామంది దీనిని యుద్ధం అని పిలవరు. నేను దీనిని ఒక సైనిక ఘర్షణ అని అంటాను, ఎందుకంటే మా దృష్టిలో ఇది చాలా చిన్న విషయం. ఇది పెద్ద విషయమేమీ కాదు," అని ట్రంప్ ఓవల్ ఆఫీసులో మీడియాతో అన్నారు. ఒక రోజు ముందు, అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి. వాన్స్మాట్లాడుతూ, ప్రధాన పోరాట కార్యకలాపాలు నెలల క్రితమే ముగిసి నందున ఈ సంఘర్షణను యుద్ధమని పిలవకూడదని పేర్కొన్నారు.

# కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్‌పై కేంద్రం కీలక ప్రకటన

మొదటి పేజి తరువాయి

తోసిపుచ్చింది. ఈ ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, ఇటువంటి అసత్య ప్రచారాలు ప్రాజెక్ట్‌పై ఎలాంటి ప్రభావం చూపలేవని కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ శనివారం ఒక ప్రకటనలో స్పష్టం చేసిందిఇప్పటికే ఈ పథకం కింద తాల్చేర్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (టీఎఫ్ఎల్), ఎన్‌టీపీసీ నుంచి దరఖాస్తులు అందినట్లు వెల్లడించింది. ఈ పథకానికి సంబంధించిన తొలి విడత దరఖాస్తుల గడువు సెప్టెంబర్ 7తో ముగియనుందని ఈ సందర్భంగా గుర్తుచేసింది. ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా దాదాపు 25 ప్రాజెక్టులు ఏర్పాటవుతాయని, తద్వారా సుమారు రూ. 2.5 లక్షల కోట్ల నుంచి రూ. 3 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు వస్తాయని కేంద్రం అంచనా వేస్తోంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 50 వేల మందికి పైగా ఉపాధి లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఇంధన అవసరాల కోసం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. దేశీయ బొగ్గు నిల్వలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గును గ్యాసిఫికేషన్ ప్రక్రియ ద్వారా వినియోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం ఈ ఏడాది మే నెలలో ఈ ప్రతిష్ఠాత్మక పథకానికి ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే.

# ఉద్యోగులకు గుడ్‌న్యూస్.

మొదటి పేజి తరువాయి

ఉద్యోగ సంఘాల సమావేశం మంచి వాతావరణంలో జరిగిందని సూర్యనారాయణ తెలిపారు. పీఆర్సీతో పాటు రెండు డీఏలు, ఒక ఏడాది సరెండర్ లీవ్‌లు, రిటైరైనవారికి అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ రీస్టోరేషన్, ఈహెచ్ఎస్ బకాయిలు ప్రతి నెలా ఒకటో తేదీన ట్రస్ట్‌కి చెల్లింపు తదితర సమస్యల పరిష్కారానికి సీఎం హామీ ఇచ్చారన్నారు. ఉద్యోగుల పట్ల సానుకూలంగా ఉండాలని తాము కోరామని సూర్యనారాయణ తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఐఆర్ విషయంపై కొంత సమయం ఇవ్వాలని సీఎం చెప్పారన్నారు. అనంతరం ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ మాట్లాడుతూ సానుకూల వాతావరణంలో సీఎంతో చర్చలు జరిగాయన్నారు. పొరుగు సేవల సిబ్బందిని ప్రభుత్వ పథకాల్లో లబ్ధిదారులుగా చేర్చాలని, గ్రామ సచివాలయ సిబ్బందికి నోషనల్ ఇక్రిమెంట్ ఇవ్వాలని కోరామన్నారు. సీఎం ప్రకటనపై ఉద్యోగ సంఘాల నేతలు సంతృప్తి వ్యక్తం చేశారు.

### నేపాల్‌లో విషాదం..
## మృతుల సంఖ్య 1,344

మొదటి పేజి తరువాయి

చేసిన గణాంకాల ప్రకారం, మొత్తం 843 మృతదేహాలను వెలికితీయగా, అందులో 758 మంది పెద్దలు, 85 మంది పిల్లలు ఉన్నారు. అంతేకాకుండా, వరద ప్రభావిత ప్రాంతాల నుండి శరీర భాగాలు తెగిపోయిన 501 మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు తెలిపారు. శనివారం సంభవించిన ఆకస్మిక వరదల్లో మరికొన్ని మృతదేహాలు లభ్యం కావడంతో మృతుల సంఖ్య మరింత పెరిగింది. ఆగష్టు 26న నేపాల్–టిబెట్ సరిహద్దుసమీపంలో సంభవించిన హిమసంపాతం కారణంగా ఏర్పడిన ఆకస్మిక వరదలు, ఉత్తర, మధ్య నేపాల్‌లోని పట్టణాలు, గ్రామాలను ధ్వంసం చేసి, తీవ్ర విధ్వంసాన్ని మిగిల్చాయి. సేకరణ వంటి నిర్దేశిత నిబంధనల ప్రకారం, ఇప్పటివరకు 1,030 మృతదేహాలను భూమిలో తాత్కాలికంగా పూడ్చిపెట్టడం ద్వారా నిర్వహించారు. నేపాల్ సైన్యంనేతృత్వంలోని సంయుక్త సహాయక బృందాలు శనివారం, అంటే పదకొండవ రోజున కూడా తమ గాలింపు, సహాయక చర్యలను కొనసాగించాయి. కాగా, గల్లంతైన వారి సంఖ్య 4,898గా ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

### ఏపీలో మరో
## 3 డీఎస్సీలు.. లోకేశ్ కీలక హామీ



మొదటి పేజి తరువాయి

వేసిన వ్యక్తి సీఎం చంద్రబాబు. మా ప్రభుత్వాల హయాంలో 2 లక్షల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశాం. మా ప్రభుత్వంలో ఏటా డీఎస్సీ నిర్వహిస్తాం. 2029లోగా మరో మూడు డీఎస్సీలు వస్తాయి" అని మంత్రి లోకేశ్ తెలిపారు.

## ఇచ్చిన మాట ప్రకారం ఆడబిడ్డ వివాహానికి రూ.10,116 కానుక అందజేసిన గంగాధర సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

గంగాధర గ్రామ సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుని తన నిజాయితీని చాటుకున్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలోని ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన మాట ప్రకారం వారు ఈ నిర్ణయం తీసుకున్నారు.గ్రామానికి చెందిన వేముల శంకరమ్మ-కీ.శే.రవీందర్ గార్ల కుమార్తె సోని వివాహాన్ని పురస్కరించుకుని,శుక్రవారం సోని వివాహానికి హాజరైన సర్పంచ్ దంపతులు రూ.10,116 నగదును పెళ్లి కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే తమ లక్ష్యమని, గ్రామ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. పేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లకు తమ వంతు అండగా నిలవడం సంతోషంగా ఉందన్నారు.ఎన్నికల హామీని గుర్తుపెట్టుకుని మరీ సహాయం చేసిన సర్పంచ్ ఉదారతపై శంకరమ్మ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం



చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ప్యాక్స్ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిరుత మంగ,ఉపసర్పంచ్ గాలిపెల్లి శ్రీనివాస్,వార్డ్ సభ్యులు గంట కిషన్,చిందం రాజు,కట్ల వసంత నారాయణ, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు ముఖ్యఅతిథిగా డాక్టర్ లావు సుష్మ

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

–చిలకలూరిపేట ప్రముఖ ఆధ్యాత్మిక సామాజిక సేవా సంస్థ శ్రీ దత్త సాయి అన్నదాన సమాజం మరియు జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈరోజు పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ సుబ్బయ్య తోట క్యాంపస్ లో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగినాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ ప్రముఖ గర్భకోశ వ్యాధి వైద్య నిపుణులు లీలావతి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ లావు సుష్మ పాల్గొన్నారు, ముందుగా శ్రీ దత్త సాయి పీఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్కూల్లో జరిగిన వేడుకల్లో పాల్గొని 30 మంది ఉపాధ్యాయులకు ట్రస్టు ఆధ్వర్యంలో విద్యాసేవ రత్న ప్రశంస పత్రాలను అందజేసి ఉపాధ్యాయులకు తిరు సత్కారం కావించారు, ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 5 డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి జయంతిని ఉపాధ్యాయ దినోత్సవం గా గురుపూజోత్సవంగా జరుపుకుంటామని విద్యార్థులందరూ తమ గురువులను గౌరవించి ఉన్నత స్థితిలోకి ఎదగాలని, ప్రతి ఒక్కరికి విద్యాభ్యాస సమయంలో గురువు మార్గదర్శకత్వం అవసరమని తెలియజేశారు, ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పూసపాటి బాలాజీ మాట్లాడుతూ గత 11 సంవత్సరములుగా ట్రస్టు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఉపాధ్యాయులకు చిరు సత్కారం కావించి అవార్డులు ప్రశంసా పత్రాలు అందజేస్తూ ఉన్నామని, ఈరోజు భారతదేశంలో ఒక ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ఒక విద్యావేత్త భారతదేశానికి రాష్ట్రపతిగా నియామకమై ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని వారి అడుగుజాడల్లో మనం







అందరం నడవాలని ముఖ్యంగా విద్యార్థులు గురువులు పట్ల గౌరవం వారు చెప్పిన విషయాల పట్ల శ్రద్ధ వహిస్తూ దేశానికి సేవ చేయాలని , భావి భారత పౌరులుగా దేశానికి కన్న తల్లిదండ్రులకు మీకు విద్య చెప్పిన ఉపాధ్యాయులకు గౌరవం తేవాలని కోరారు, ప్రిన్సిపల్ శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ పట్టుదలతో కూడిన విద్య అవసరం అని దానికి ఉదాహరణగా సెప్టెంబర్ 5 గురుపూజోత్సవం రోజున సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని జరుపుకుంటామని తెలిపారు, ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు కొత్తూరు హనుమంతరావు, స్కూల్ ఇన్చార్జి రమేష్ నాయక్ తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు

## ధర్మపురి లో ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఆరు, ఏడు తేదీల్లో పర్యటన

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక & ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క సెప్టెంబర్ 6, 7 తేదీల్లో జగిత్యాల జిల్లాధర్మపురిలోపర్యటించనున్నారు.

సెప్టెంబర్ 6వ తేదీ ఆదివారం సాయంత్రం 4.00 గంటలకు హైదరాబాద్‌లోని ప్రజాభవన్, బేగంపేట్ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి, రాత్రి 7.30 గంటలకు ధర్మపురికి చేరుకుంటారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులతో సమావేశమై, రాత్రి ధర్మపురిలో బస చేయనున్నారు.

సెప్టెంబర్ 7వ తేదీ సోమవారం తెల్లవారుజామున 2.58 గంటలకు ధర్మపురిలోని ఉగ్ర నరసింహ స్వామి వారి దేవస్థానాల ఆధ్వర్యంలో పునర్నిర్మించనున్న శ్రీ ఉగ్ర నరసింహ స్వామి వారి ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క పాల్గొంటారు. అనంతరం ఉదయం 5.00 గంటలకు ధర్మపురి నుంచి రోడ్డు మార్గంలో హైదరాబాద్‌కు బయలుదేరి, ఉదయం 8.30 గంటలకు ప్రజాభవన్, బేగంపేట్‌కు చేరుకుంటారు.


Office of the Deputy Chief Minister
Finance & Planning, Energy

TOUR PROGRAMME OF SRI BHATTI VIKRAMARKA MALLU, HON'BLE DEPUTY CHIEF MINISTER TO JAGTIAL DISTRICT ON 6th and 7th September 2026

(T.BHASKARA SARMA)
PRIVATE SECRETARY

ఉప ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు భద్రత, బందోబస్తు, రవాణా, వసతి తదితర ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టాలని సూచించారు.

## సాశీబారు కుటుంబంలో మెరిసిన రత్నం “మణికంఠ”కరీంనగర్ ప్రతిమ మెడికల్ కాలేజీలో సీటు రావడం తో సంతోషములో కుటుంబం



ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

సామాన్య కుటుంబం నుండి చాలా కష్టపడి తన చదువు లేకున్నా మా పిల్లలు బాగుండాలని చార్బాయ్ బీడీ కంపనీ నడిపిస్తున్న జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం కేశవ్ నగర్ కు చెందిన సంబారు శ్రీనివాస్ పద్మ ల కొడుకు సాంబారు మణికంఠ నిట్ ఎక్సమ్ లో 456 మార్కులతో ఉత్తీర్ణత సాధించి కరీంనగర్ ప్రతిమ హాస్పిటల్ లో ప్రభుత్వ సీటు సాధించినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నా శ్రీనివాస్ పద్మలు ఈ విషయంలో వాళ్ళ తాత సంభారు నర్సయ్య లక్ష్మి లు అలాగే దాసరి వెంకటి వెంకమ్మ వాళ్ళ మామయ్య దాసరి నరేష్ లావణ్య శృతివల్లి మణికంఠ కు తల్లి తండ్రులకు శు భాకాంక్షలు తెలిపారు

అలాగే ఏడో వార్డులో వున్నా బిఆర్ఎస్ పట్టనా అధ్యక్షులు ఎలిగేటి అనిల్ కుమార్, రాయికల్ మున్సిపల్ మాజీ ఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు రాయికల్ మాజీ సర్పంచ్ ఏద్దశీడి భూమరెడ్డి మాజీ రాయికల్ సింగల్ విండో అధ్యక్షుడు గన్నవరం ప్రభాకర్, జగిత్యాల జిల్లా ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి, సింగని గంగాధర్, సుంకే భూమయ్య, సుంకే శంకర్,అయ్యవారు వెంకట నరసయ్యసార్ కమ్మరి పెద్ద నరసయ్య, పెడివెల్లి నరసయ్య, లింబాద్రి, గట్టు వెంకట నరసయ్య,గట్టు రాజ నరసయ్య, గట్టు లక్ష్మీ నరసయ్య, గట్టు రమేష్ నరసయ్య, డాక్టర్ గట్టు నరేష్, సురగంటి రాజిరెడ్డి, మేకల వెంకటి, కడకుంట్ల గంగాధర్, మచ్చ శ్రీధర్, ఏలేటి తిరుపతిరెడ్డి,పద్మశాలి సేవా సంఘం గుడేటి రెడ్డి కాపు సంఘం, విశ్వబ్రాహ్మణ సేవా సంఘం సౌదీ అరేబియా రియద్ సాట అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చలు మణికంఠకు తల్లి తండ్రులు సంబారు శ్రీనివాస్ పద్మలకు శుభాకాంక్షలు తెలిపారు

## జగిత్యాల జిల్లాలో నూతన బాధ్యతలకు ఏఓ శ్రీనివాస్‌కు జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

జగిత్యాల జిల్లాకు ఏఓగా బదిలీపై వెళ్తున్న శ్రీనివాస్‌కు నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, నిర్మల్ జిల్లాలో శ్రీనివాస్ అందించిన సేవలను అభినందించారు. జగిత్యాల జిల్లాలో చేపట్టనున్న నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత అవకాశాలు అందుకోవాలని శు భాకాంక్షలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, ఏఓ యూనస్ అలీ పాల్గొన్నారు.

## లక్ష్మీపూర్ గ్రామంలో 25 లక్షలతో నిర్మించిన పల్లె దావకానను, 10 లక్షలతో నిర్మించే సిసి రోడ్లకు భూమి పూజచేసి, ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల మండలం లక్ష్మీపుర్ గ్రామంలో 25 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖాన ను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ .అనంతరం గ్రామంలో ఇందిరమ్మ కాలని లో10 లక్షల తో చేపట్టనున్న సీసీ రోడ్ల పనులను ప్రారంభించడానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ**

పల్లెదవాఖానాతో ప్రజలకు మెరుగైన వైద్యం.వైద్యానికి హబ్ గా జగిత్యాల మారనుంది.730 పడకల ఆసుపత్రి గా జగిత్యాల.ముఖ్యమంత్రి వైద్య శాఖ మంత్రి నీ కోరగామెడికల్ కాలేజీకి 50 కోట్లు మంజూరు చేయడం జరిగింది.మెడికల్ కళాశాల విద్యారులకు అండగా ప్రభుత్వం నిలిచింది.

అత్యధిక పల్లె దవాఖాన లు జగిత్యాల కు 15 మంజూరు అయ్యాయి. ఇప్పటి వరకు 12 పల్లె దవాఖాన ప్రారంభించాము.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే విదంగా వైద్య అధికారులు కృషి చేయాలని...నియోజకవర్గం లో 909 మంది దళితులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయటం జరిగింది.



జగిత్యాల మండలం 709 ఇందిరమ్మ ఇళ్లలో 251 దళితులకు మంజూరు.

బీసీలకు మొత్తం 1672 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు.

మైనార్టీ లకు239 ఇళ్లు మంజూరు చేయటం జరిగింది.దేశంలో ఎక్కడాలేని విదంగా సన్న బియ్యం పథకం.ఇందిరమ్మ ఇళ్లు మంజూరు తో నిరుపేదల పాలిట వరం గా మారింది.జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీ లో మౌలిక సదుపాయాలు కల్పన కోసం కృషి చేస్తున్నామని అన్నారు.ఉచిత కరెంట్ తో పేదల ఇళ్లలో వెలుగులు.200 కోట్ల తో 2500 మంది విద్యార్థులకు 25 ఎకరాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం జరుగుతుంది.అన్ని వర్గాల విద్యార్థులకు అనుగుణంగా యాంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్.2021 లో చివరి లో నుండి కేసీఆర్ కిట్ రావడం లేదు. రేవంత్ రెడ్డి ఇవ్వడం లేదని కొందరు విమర్శించడం హాస్యాస్పదం అని



జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల కవిత,ఉప సర్పంచ్ సత్తిరెడ్డి,డి ఎం హెచ్ ఓ సుజాత, ఎంపిడిఓ రమాదేవి,ఎమ్మార్వో హకీమ్,ఆత్మ చైర్మెన్ కాటిపెళ్ళి గంగారెడ్డి ఏఎంసీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శ్రీనివాస్,డి ఈ మిలింద్,మాజీ జడ్పీటీసీ లు ముస్కు ఎల్లారెడ్డి పెండెం రాములు మాజీ ఏఎంసీ చైర్మెన్ లు దామోదర్ రావు నక్కల రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్ లు చెరుకు జాన్ గంగన్న , రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి బాపిరెడ్డి రాజేష్ సర్పంచులు,వైద్య సిబ్బంది ,రెవెన్యూ అధికారులు, మహిళ సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లాల కుటుంబంలో మెరిసిన ధ్రువతారాలు చెర్ల కొండాపూర్లో ఒక ఇంటి నుండి ప్రభుత్వ సీటు సాధించిన బెల్లాల శృతి,శ్రవణ్ ఇద్దరు డాక్టర్లు

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

బెల్లాల కుటుంబంలో ఇంతవరకు పై చదువులు చదివిన వారాశీటూ ఎవ్వరు లేరు ప్రాణం పోసేందుకు ముందుకొచ్చిన బెల్లాల శృతి, శ్రవణ్ (సంపత్) ఇద్దరికీ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు రావడం హర్షనీయం పోయిన సంవత్సరం భూపాల్ పల్లి జయశంకర్ ప్రభుత్వ మెడికాల్ కాలేజీలో 2025 బ్యాచ్లో సిటు సంపాదించిన శృతి అలాగే బెల్లాలా శ్రవణ్ (సంపత్) పదవ తరగతి వరకు సింగారావుపేట్ గురుకులం లో విద్యనభ్యసించి ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణత సాధించి పై చదువుల కొరకు హైదరాబాద్ చేరుకుని అక్కడ ప్రైవేట్ కళాశాలలో చదువుకొని నీట్ ఎగ్జాం రాయగ 2026 నీట్ లో 460 మార్కులు సాదించి కరీంనగర్ ప్రతిమ మెడికల్ కాలేజీలో సీటు రావడం జరిగింది జగిత్యాల జిల్లా



రాయికల్ మండలం చెర్ల కొండాపూర్ గ్రామానికి చెందిన బెల్లాల కుటుంబంలో ముత్యంలా మెరిసిన శ్రవణ్, శృతులు

ఈ సందర్భంగా పిల్లలు మాట్లాడుతూ మా తల్లిదండ్రులుబెల్లల సంధ్య బాలకృష్ణ ఇద్దరు ఎంతో కష్ట పడి మమ్మల్ని చదివిపించి ఈ సాయికి తెచ్చారని వారన్నారు వారి కష్టాన్ని మేము నిరూపించమని గర్వంగా చెప్పారు

ఆ గ్రామంలో ఇంతవరకు మెడిసిన్స్ సాధించిన వ్యక్తులు లేరు వీరు ఆ గ్రామానికి వన్నె తేవడం ఎంతో అభినందనీయమని గ్రామస్తులు అంటున్నారు తల్లిదండ్రులు చదవలేకున్నా పిల్లలు మంచి విద్యాబుద్ధులు నేర్చుకున్నారని ఆ గ్రామ పెద్దలు అంటున్నారు పిల్లలు మంచి వైద్య వృత్తిలో ఉంటూ పై స్థాయికి ఎదిగి గ్రామీణ గిరిజన ప్రాంతాలలో ఉన్న ప్రజలకు సేవ చేస్తామని శృతి శ్రవణ్ (సంపత్) అన్నారు

## నేడు సీఎం చంద్రబాబు అధ్యక్షతన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

తేదీ: 05-09-2026రాష్ట్ర సర్వీస్ ఉద్యోగులు మరియు రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఇవాళ అమరావతి వేదికగా అత్యంత కీలకమైన సమావేశం జరగనుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నేడు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం అత్యంత వైభవంగామరియుఅధికారికంగానిర్వహించనున్నారు. ఈ ప్రతిష్టాత్మక సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ శాఖలకు చెందిన మొత్తం 11 ప్రముఖ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ప్రత్యక్షంగా పాల్గొననున్నారు.




సీఎం చంద్రబాబు సమక్షంలో ఉద్యోగులు తమ దీర్ఘకాలికసమస్యలనువిన్నవించుకునిచర్చించనున్నారు .ముఖ్యంగా ఈ సమావేశంలో ప్రధానంగా పీఆర్సీ (PRC) నియామకంపై స్పష్టత రావడం, ఉద్యోగులకు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మధ్యంతర భృతి (IR) ప్రకటన వంటి అత్యంత కీలకమైన అంశాలను ఉద్యోగ సంఘాల నాయకులు సీఎం ముందు ప్రస్తావించనున్నారు. అంతేకాకుండా, రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ రిటైర్మెంట్ బెనిఫిట్స్, సంచిత చెల్లింపులు మరియు ఇతర ఆర్థిక పరమైన బకాయిల విడుదలపై ఈ సమావేశంలో సానుకూల నిర్ణయాలు వెలువడే అవకాశం ఉందని ఉద్యోగ వర్గాలు గట్టిగా ఆశిస్తున్నాయి

## మీడియాపై ఆంక్షలు చంద్రబాబు భయానికి నిదర్శనం: రోజా

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

తేదీ: 05-09-2026రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యాలు మరియు డీఎస్సీ అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతుండటంతోనే అధికార కూటమి ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరవుతోందని, అందుకే మీడియా సంస్థలపై గొంతునొక్కేలా ఆంక్షలు విధిస్తోందని మాజీ మంత్రి ఆర్కే రోజా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ మేరకు శనివారం ఆమె సోషల్ మీడియా వేదికగా (ఎక్స్) చంద్రబాబు ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించారు.



ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఆమె పలు కీలక వ్యాఖ్యలు చేశారు. “బాధితుల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న మీడియా సంస్థలపై ఆంక్షలు విధించడం సరికాదు చంద్రబాబు. డిజిటల్ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, బిగ్ టీవీ ఇన్‌స్టా వంటి సోషల్ మీడియా ఖాతాలను భారత్‌లో కనిపించకుండా బ్లాక్ చేయించడం మీ భయానికి నిదర్శనం కాదా?ప్రజాస్వామ్యంలో నిజాన్ని ఎదుర్కోలేక మీరు పడుతున్న భయానికి, మీ పిరికితనానికి ఇంతకంటే పెద్ద సాక్ష్యం ఏం కావాలి?” అని రోజా ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు

## బతుకుదెరువు కోసం సౌదీ అరేబియాకు వచ్చి.. చివరకు శవంగా రుద్రంగి స్వగ్రామానికి చేరిన గడ్డం మోహన్ మృతదేహం

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

సౌదీ అరబియా రియాద్ బతుకుదెరువు కోసం, కుటుంబాన్ని పోషించాలనే ఆశతో సుమారు తొమ్మిది సంవత్సరాల క్రితం సౌదీ అరేబియాకు వచ్చిన గడ్డం మోహన్ అనేక కష్టాలను ఎదుర్కొని, చివరకు మృతిచెంది శవం గా స్వగ్రామానికి తిరిగి వెళ్లడం పలువురిని కన్నీటి పర్యంతం చేసింది.

రాజన్న సిరిసిల్ల జిల్లా, రుద్రంగి గ్రామానికి చెందిన గడ్డం మోహన్ ఎప్పటిలాగే రోజువారీ పనికి వెళ్లిన సమయంలో అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయనతోటి కార్మికులు సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించిన అనంతరం బ్రెయిన్ సర్జరీ అవసరమని నిర్ధారించి శస్త్రచికిత్స చేశారు.

అయితే, మోహన్ కుటుంబం తీవ్ర పేదరికంలో ఉండటంతో, ఈ క్లిష్ట పరిస్థితుల్లో సహాయం కోసం సాట రియాద్ అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ నిసంప్రదించారు. అప్పటి నుంచి శ్రీనివాస్ మచ్చ తన టీమ్ సభ్యులు ఖాజా ముజమ్మిల్ ఉద్దీన్, సింగు నరేష్ కుమార్, ముదిగొండ శంకర్, నూరుద్దీన్, లోకేష్ తదితర సాట సభ్యులతో కలిసి మోహన్ కుటుంబానికి అండగా నిలిచారు. వైద్య చికిత్సకు సంబంధించిన విషయాల్లోనూ, కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాల్లోనూ తమ వంతు



తోడ్పాటును అందిస్తూ వచ్చారు.

అయితే అనుకోని పరిస్థితుల్లో గడ్డం మోహన్ గారి ఆరోగ్యం మరింత క్షీణించడంతో,23 ఆగస్టు 2026న ఆయన మృతి చెందారు.

మోహన్ కుటుంబ పరిస్థితులను అర్థం చేసుకున్న శ్రీనివాస్ మచ్చ మరియు ఆయన టీమ్ సభ్యులు ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి అండగా నిలిచి, అవసరమైన అన్ని ప్రక్రియలను సమన్వయం చేసి, గడ్డం మోహన్ భౌతికకాయాన్ని ఈరోజు ఆయన స్వగ్రామానికి పంపించారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ మచ్చ మాట్లాడుతూ, ఈ మొత్తం ప్రక్రియలో ఎంతో సహకారం, సమన్వయం మరియు సహాయ సహకారాలు అందించిన భారత రాయబార కార్యాలయం డెత్ డిపార్ట్ మెంట్ తో పాటు, కార్యాలయంలోని ప్రతి ఒక్క అధికారి మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

కష్టకాలంలో సౌదీ అరేబియాలోని భారత రాయబార కార్యాలయం అందించిన సహాయ సహకారాలు బతుకుదెరువు కోసం సౌదీ అరేబియాకు వచ్చిన నిరుపేద భారతీయులకు ఎంతో భరోసాను కల్పిస్తున్నాయని పలువురు అభినందించారు.

అదేవిధంగా, శ్రీనివాస్ మచ్చ తెలంగాణ ప్రభుత్వంతో కూడా సమన్వయం చేసుకుని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, హైదరాబాద్ నుంచి గడ్డం మోహన్ స్వగ్రామం రుద్రంగి కి ఉచిత అంబులెన్స్ సదుపాయాన్ని ఏర్పాటు చేశారు.

చివరిగా శ్రీనివాస్ మచ్చ ఈ క్లిష్ట సమయంలో తమ విలువైన సహాయ సహకారాలు అందించిన భారత రాయబార కార్యాలయ అధికారులు, తెలంగాణ ప్రభుత్వం, సాట సభ్యులు మరియు ఇతర సహాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

“సౌదీ అరేబియాలో ఏ ఒక్క తెలుగు వ్యక్తి అయినా, ఏ భారతీయుడైనా కష్టాల్లో ఉన్నప్పుడు ధైర్యంగా సాట ను సంప్రదించవచ్చు. అవసరమైన సమయంలో వారికి అండగా నిలవడానికి సాట ఎల్లప్పుడూ ముందుంటుంది”అని శ్రీనివాస్ మచ్చ తెలిపారు.

# జాతీయ లోక్అదాలత్ విజయవంతానికి సమన్వయంతో పనిచేయాలి

## క్రిమినల్ కాంపౌండబుల్ కేసుల సత్వర పరిష్కారంపై సమీక్ష





ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

సెప్టెంబర్ 12, 2026న నిర్వహించనున్న జాతీయ లోక్అదాలత్‌లో నిర్మల్ జిల్లాలోని న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న అర్హత కలిగిన క్రిమినల్ కాంపౌండబుల్ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించేలా పోలీస్, న్యాయశాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా పెండింగ్ కేసులను గుర్తించడం, సంబంధిత కక్షిదారులతో సమన్వయం చేయడం, కేసుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయడంపై చర్చించారు. ఆన్‌లైన్ పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగించి కేసుల వివరాలను సకాలంలో నమోదు, అప్‌డేట్ చేయడం ద్వారా కేసుల పరిష్కారాన్ని మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ మాట్లాడుతూ, ప్రజలకు సత్వర న్యాయం అందించడంలో పోలీసు, ప్రాసిక్యూషన్, న్యాయస్థానాల సమన్వయం కీలకమని అన్నారు. దర్యాప్తు అధికారులు నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, కోర్టు ఆదేశాల అమలులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జిల్లా & సెషన్స్ జడ్జి శ్రీమతి ఎస్. శ్రీవాణి మాట్లాడుతూ, తెలంగాణ హైకోర్టు మార్గదర్శకాల మేరకు పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అర్హత కలిగిన కేసులను లోక్అదాలత్ ద్వారా పరిష్కరించేందుకు పోలీసు, ప్రాసిక్యూషన్, న్యాయశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జి పి. రవీందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ దేవేందర్, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు, ఎస్ఐలు, సీడీఓలు, న్యాయస్థాన అధికారులు పాల్గొన్నారు.

# సమస్య ఏదైనా చిటికలో పరిష్కరించి అన్ని సమస్యలు తీర్చడానికి మేమున్నాము అని ఇంటర్నేషనల్ ఉమెన్ రైట్స్ ప్రొటెక్షన్-

## – కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

మీకు ఏ సమస్యలున్న మమ్ములను సంప్రదించాలని మండలాలలో అయితే ప్రజా పరిషత్ తాసిల్దార్ కార్యాలయం పోలీస్ స్టేషన్,అట విశాఖ కార్యాలయల లో ఏ సమస్య ఉన్న మహిళలను హింసించడం భార్యాభర్తలు వారి సమన్వయం కోల్పోతే మా దగ్గరికి వస్తే కౌన్సిలింగ్ ఇచ్చి వారి కుటుంబాలను కలుపుతామని, మదకద్రవ్యాలను వినియోగిశీచే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఏ సమస్య ఉన్న మాకు తెలపాలని జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆడపు రాజమౌళి తెలిపారు




ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లోని ప్రధాన కార్యాలయంలో అంతర్జాతీయ మానవ హక్కుల పరిరక్షణ మండలి అన్ని జిల్లాల స్థాయి సమన్వయ సమావేశం జాతీయ అధ్యక్షుడు ఎస్.కె మజీద్ జాతీయ స్థాయి చైర్మన్ శ్రీమతి షిరీన్ ఆధ్వర్యంలో జరిగిందని జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి తెలిపారు తెలంగాణ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి జిల్లా మండల స్థాయి కార్యవర్గ సభ్యుల భాగస్వామ్యంతో మానవ హక్కుల పరిరక్షణ మండలి ఐ హెచ్ ఆర్ పి సి సమన్వయ సమావేశం జరిగిందని ఆడపు రాజమౌళి తెలిపారు

అంతర్జాతీయ మానవ హక్కుల పరిరక్షణ మండలి భారత ప్రభుత్వము కార్పోరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో నమోదైన ఒక సెక్షన్ 8 కంపెనీ ఇది మానవ హక్కులు మరియు సామాజిక న్యాయ పరిరక్షణ ప్రోత్సాహము కోసం పనిచేస్తుందని జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాజమౌళి తెలిపారు ప్రజా సంక్షేమం కోసం బాధ్యతయుతంగా పనిచేయాలని నిజమైన సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలకు సరైన సహాయము అందించాలని కార్యవర్గ సభ్యులకు జాతీయ అధ్యక్షుడు ఎస్.కె మజీద్ సభ్యులందరికీ సూచించాడు డైరెక్టర్ అండ్ నేషనల్ చైర్ పర్సన్ శ్రీమతి శిరీన్ సభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మానవ భద్రత శాంతియుత కౌన్సిలింగ్ సరైన ఫిర్యాదుల పరిష్కారం మరియు న్యాయబద్ధమైన సహాయము యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు అవసరమైన చోటల్లా కౌన్సెలింగ్ నిర్వహించాలని ప్రతి విషయాన్ని స్పష్టం చేసి గౌరవప్రదంగా మరియు వివక్ష లేకుండా పరిష్కరించేలా చూడాలని ఆమె ప్రతినిధులందరికీ తెలియజేశారు సమావేశంలో వివిధ ప్రాంతాల నుండి జిల్లా మరియు మండల స్థాయి ప్రతి నిధులు పాల్గొన్నారు అన్వర్ నిజాంబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు నిజాంబాద్ ఉపాధ్యక్షులు షబానా బేగం నిజాంబాద్ జిల్లా అధ్యక్షుడు జైన్ అన్సర్ కరీంనగర్ మహిళా అధ్యక్షురాలు పి స్వప్న ,నిర్మల్ జిల్లా అధ్యక్షుడు ఆజామాదిన్ ఆర్ సాహెబ్, అలాగే జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆడపు రాజమౌళి పాల్గొన్నారు అలాగే సమస్యలు ఉన్న నా టెలిఫోన్ నెంబర్ 9550413224 ఫోన్ లో కూడా సమస్యలు పరిష్కరించగలను అని ఆడపు రాజమొవాలి అన్నారు

# రాయికల్ మండలంలో పలు ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి శుభాకాంక్షలు

## తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్





ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వస్తాపూర్ గ్రామానికి చెందిన రమావత్ లత మోతిలాల్ మరియు కట్కాపూర్ గ్రామానికి చెందిన మాదం అఖిల రాజకుమార్ గార్ల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై ఇందిరమ్మ ఇల్లులను ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్

ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపెళ్ళి గంగరెడ్డి,పాక్స్ చైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి,గ్రామ సర్పంచ్ గుగులోత్ తిరుపతి,ఉప సర్పంచ్ అంజద్, రాయికల్ మున్సిపల్ మాజీ చైర్మెన్ మోర హన్మండ్లు, మాజీ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజీ మహేందర్ బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీంద్రావు,కోల శ్రీనివాస్,బాపన్న,ముజాహిద్, వెంకటేష్,మహేష్,రవి,నవీన్, మహేష్, సర్పంచులు రమేష్ నాయక్, తిరుపతి నాయక్,ప్రసాద్ నాయక్, సంతోష్ నాయక్,మల్లేశం, చంద్రశేఖర్, సాయిరాజ్,మల్లేష్, తలారి రాజేష్,వెంకటేష్, కృష్ణమూర్తి, మీనుగు అంజన్న ఆంజనేయులు మరియు దీపక్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సురేందర్ నాయక్, గణేష్,సురేష్, శ్రీనివాస్,పాదం రాజు, జక్కుల చంద్రశేఖర్,నిమ్మల శేఖర్ రెడ్డి,ఏనుగు మల్లారెడ్డి,ఇర్ఫాన్,ముఖిద్,తంగేళ్ల రమేష్,రాజమౌళి,రాజీ రెడ్డి, మల్లేష్, రంజిత్,సుందర్ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ మండల ఓడ్డలింగాపూర్ లోకియా నాయక్ తండ బొక్క అక్షరకు

## ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీట్

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఒడ్డెలింగాపూర్ లోని లోకియా నాయక్ తండాకు చెందిన విద్యార్థిని బొఖ్య అక్షర హైదరాబాదులోని ప్రతిష్టాత్మక ఉస్మానియా మెడికల్ కాలేజీ వైద్య విద్య సీటు సాధించి సరికొత్త చరిత్ర సృష్టించారు





గిరిజన ప్రాంతానికి చెందిన గిరిజన విద్యార్థిని చిన్నప్పటినుండి డాక్టర్ కావలనే లక్ష్యంతో నిరంతర శ్రమించి ఈ గొప్ప ఘనత ను సాధించారు నీట్ పరీక్షలో 499 మార్కులు సాధించి రాష్ట్రంలో ఎస్టి కేటగిరి లో 35వ ర్యాంక్ సాధించి జనరల్ కేటగిరిలో 1157ర్యాంక్ సాధించారు అక్షర ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు మానస ఉన్నత పాఠశాలలో చదివి 10వ తరగతి ఫలితాల్లో 10/10 ఇంటర్మీడియట్ 975 మార్కులు సాధించినప్పటికీ చిన్నప్పటినుండి చదువులో ప్రతిభ కనబరుస్తూ నీట్ లో పరీక్ష వ్రాసి రాష్ట్రస్థాయిలో 35 ర్యాంక్ సాధించి ఉస్మనియా లాంటి ప్రతిష్టాత్మక కాలేజీలో చోటు సంపాదించుకున్నారు తల్లిదండ్రులు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా సేవలందిస్తుంది తల్లిదండ్రులు రాజేశ్వరి తమ కుమార్తె చిన్ననాటి కళ నెరవేరిశీది ఇలాంటి ప్రతిష్టాత్మక కాలేజీలో సీటు వస్తదని ఊహించలేవనిప్రభుత్వ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రతిలాల్ రాజేశ్వరి తమ కుమార్తె చిన్నప్పటి కళ ఉస్మానియా మెడికల్ కాలేజీ సీటు రావడం పట్ల మురిసిపోతున్నారు తండ నుంచి వెళ్లి రాష్ట్రంలోనే అత్యుత్తమా మెడికల్ కాలేజీలో సీటు సాధించేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు రాయికల్ మండల గిరిజన గ్రామాల మంచియా నాయక్ తండా సర్పంచ్ తిరుపతి నాయక్, చింతలూరు వనిత రమేష్,వస్తాపూర్ సర్పంచ్ తిరుపతి నాయక్,ఆలియా నాయక్ తండ జ్యోతి సంతోష్, పలు గ్రామాల ప్రజలు తల్లిదండ్రులకు అమ్మాయి అక్షరకు శుభాకాంక్షలు తెలిపారు

# రాయికల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

జగిత్యాల జిల్లా రాయికల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ , ప్రిన్సిపల్ పాఠశాల ఆవరణలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి, కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, మంచి నడవడికను నేర్పించడంలో ఉపాధ్యాయుల కృషి అమూల్యమైనదని తెలిపారు.

అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయుల గొప్పతనాన్ని తెలియజేస్తూ ఉపన్యాసాలు, పాటలు మరియు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అలరించారు.

తదుపరి పాఠశాల ఉపాధ్యాయులందరూ డైరెక్టర్ ని, ప్రిన్సిపల్ ని శాలువా, పుష్పగుచ్ఛం, బహుమతి మరియు స్వీటుతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయా తరగతుల విద్యార్థులు తమ తరగతి ఉపాధ్యాయులను సన్మానించి, ఉపాధ్యాయుల పట్ల తమ కృతజ్ఞతను చాటుకున్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ , ప్రిన్సిపల్ , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాయికల్ మండల ఓడ్డలింగాపూర్ లోకియా నాయక్ తండ బొక్క అక్షరకు

## ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీట్

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఒడ్డెలింగాపూర్ లోని లోకియా నాయక్ తండాకు చెందిన విద్యార్థిని బొఖ్య అక్షర హైదరాబాదులోని ప్రతిష్టాత్మక ఉస్మానియా మెడికల్ కాలేజీ వైద్య విద్య సీటు సాధించి సరికొత్త చరిత్ర సృష్టించారు







గిరిజన ప్రాంతానికి చెందిన గిరిజన విద్యార్థిని చిన్నప్పటినుండి డాక్టర్ కావలనే లక్ష్యంతో నిరంతర శ్రమించి ఈ గొప్ప ఘనత ను సాధించారు నీట్ పరీక్షలో 499 మార్కులు సాధించి రాష్ట్రంలో ఎస్టి కేటగిరి లో 35వ ర్యాంక్ సాధించి జనరల్ కేటగిరిలో 1157ర్యాంక్ సాధించారు అక్షర ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు మానస ఉన్నత పాఠశాలలో చదివి 10వ తరగతి ఫలితాల్లో 10/10 ఇంటర్మీడియట్ 975 మార్కులు సాధించినప్పటికీ చిన్నప్పటినుండి చదువులో ప్రతిభ కనబరుస్తూ నీట్ లో పరీక్ష వ్రాసి రాష్ట్రస్థాయిలో 35 ర్యాంక్ సాధించి ఉస్మనియా లాంటి ప్రతిష్టాత్మక కాలేజీలో చోటు సంపాదించుకున్నారు తల్లిదండ్రులు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా సేవలందిస్తుంది తల్లిదండ్రులు రాజేశ్వరి తమ కుమార్తె చిన్ననాటి కళ నెరవేరిశీది ఇలాంటి ప్రతిష్టాత్మక కాలేజీలో సీటు వస్తదని ఊహించలేవనిప్రభుత్వ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రతిలాల్ రాజేశ్వరి తమ కుమార్తె చిన్నప్పటి కళ ఉస్మానియా మెడికల్ కాలేజీ సీటు రావడం పట్ల మురిసిపోతున్నారు తండ నుంచి వెళ్లి రాష్ట్రంలోనే అత్యుత్తమా మెడికల్ కాలేజీలో సీటు సాధించేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు రాయికల్ మండల గిరిజన గ్రామాల మంచియా నాయక్ తండా సర్పంచ్ తిరుపతి నాయక్, చింతలూరు వనిత రమేష్,వస్తాపూర్ సర్పంచ్ తిరుపతి నాయక్,ఆలియా నాయక్ తండ జ్యోతి సంతోష్, పలు గ్రామాల ప్రజలు తల్లిదండ్రులకు అమ్మాయి అక్షరకు శుభాకాంక్షలు తెలిపారు

# వినాధక మండపాల అనుమతులకు ఆన్‌లైన్ వ్యవస్థ ప్రారంభం

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026



రాష్ట్రంలో వినాయక మండపాల ఏర్పాటును మరింత సులభతరం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. వినాయక మండపాలు మరియు పందిళ్ల ఏర్పాటుకు అవసరమైన అనుమతుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేకంగా ఏకీకృత ఆన్‌లైన్ అనుమతి వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

**ముఖ్యమైన వివరాలు:**

దరఖాస్తు విధానం: నిర్వాహకులు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చు.

సమన్వయ శాఖలు: పోలీస్, అగ్నిమాపక, మున్సిపల్, విద్యుత్ మరియు రెవెన్యూ శాఖల సమన్వయంతో ఈ అనుమతుల ప్రక్రియ వేగంగా జరుగుతుంది.

డిజిటల్ పత్రం: దరఖాస్తు పరిశీలించి అనుమతి మంజూరైన తర్వాత కోడ్‌తో కూడిన డిజిటల్ అనుమతి పత్రం ఉచితంగా లభిస్తుంది.

# కృష్ణా జలాలు: తెలుగు రాష్ట్రాల మధ్య కుదరని సయోధ్య



ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

కృష్ణా జలాల పంపిణీ అంశంపై ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల మధ్య తీవ్ర ప్రతిష్టంభన ఏర్పడింది. ఈ నీటి కేటాయింపుల విషయంలో ఇరు రాష్ట్రాల మధ్య ఎలాంటి ఏకాభిప్రాయం కుదరకపోవడంతో సయోధ్య కొరవడింది.

కృష్ణా జలాలను సమానంగా 50:50 నిష్పత్తిలో కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం బలంగా వాదిస్తుండగా, తమ అవసరాలరీత్యా 66:34 శాతం నిష్పత్తి తమకు సరిపోతుందని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ఈ రెండు వాదనల మధ్య ఏకాభిప్రాయం రాకపోవడంతో వివాదం ముగియలేదు.

ఇరు రాష్ట్రాల మధ్య ఈ అంశంపై సయోధ్య కుదరని నేపథ్యంలో, ఈ కీలకమైన నీటి పంపిణీ వివాదాన్ని రానున్న కృష్ణా బోర్డు సమావేశంలోనే కూలంకషంగా చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులు వెల్లడించారు.

# కోటగిరిలో MRPSఆధ్వర్యంలో హమార

## ప్రసాద్ దిష్టి బొమ్మ దహనం





ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

బాన్సువాడ నియోజకవర్గంలోని కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద MRPS ఆధ్వర్యంలో హమారే ప్రసాద్ దిష్టి బొమ్మ దహనం చేశారు ఈ సందర్భంగా బాన్సువాడ నియోజకవర్గం MRPS ఇంచార్జి సోంపూర్ పోచిరం మాట్లాడుతూ మన దేశ ప్రజల శ్రేయస్సుకై బాబా సాహెబ్ అంబేద్కర్ ముందు తరాల గురించి ఎంతగానో అలోచించి రాసిన రాజ్యాంగం వల్లే ఈ రోజు వరకు దేశంలోని ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి మెలిసి జీవిస్తావుంటే హమారా ప్రసాద్ అనే ఒక వ్యక్తి అంబేద్కర్ పై అయన రాసిన రాజ్యాంగం పై అనుచితవ్యాఖ్యలు చేసిన అతనిపై దేశద్రోహి కేసు నమోదు చేసి అతనిని సమాజంలో తిరగనియకూడదని లేనిచో అతను కులాల మధ్య మతాలమధ్య అల్లర్లు సృష్టించే అవకాశాలు ఉన్నాయని ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి హమారా ప్రసాద్ కు కఠినంగా శిక్ష పడేలా చూడాలని MRPS ద్వారా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు నంబర్ కన్నం శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు సోనాలి లాలయ్య, యూత్ అధ్యక్షులు జండా దినేష్, పేగు లాలయ్య, కన్నం సాయిలు,పోశెట్టి, కన్నం అబ్బయ్య, ఎడ్ల సాయిలు, ఎడ్ల పోశెట్టి,తదితరులు పాల్గొన్నారు.

# భారీ బైక్ ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు-ఆత్రం సుగుణక్క

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజుల ప్రజాపాలన సందర్భంగా ఆసిఫాబాద్‌లో డీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీని విజయవంతం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని ఘనవిజయం చేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు, అన్ని మండలాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు ప్రతి ఒక్కరికీ ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్ శ్రేణులు సమష్టిగా పనిచేసి, ఎంతో ఉత్సాహంతో పాల్గొనడం వల్లే బైక్ ర్యాలీ విజయవంతమైందని పేర్కొన్నారు. పార్టీ బలోపేతం కోసం ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ ఐక్యంగా ముందుకు సాగాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

“కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ మరోసారి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మీ సహకారం, కృషి, ఉత్సాహం కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్నిస్తుంది” అని ఆత్రం సుగుణక్క పేర్కొన్నారు.

## వైద్య విద్యార్థినికి సన్మానించిన సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్



ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

వెల్దండ : మండల కేంద్రానికి చెందిన గుద్దేటి శేఖర్ గుద్దేటి అలివేల దంపతుల కూతురు గుద్దేటి సరిత నీట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనభర్చి నీట్ సీటు సాధించిన విద్యార్థిని పాటు తల్లిని గ్రామపంచాయతీ ఆవరణంలో శాలువలతో సన్మానించారు స్వీట్లు తినిపించి ఉన్నంత స్థాయికి ఎదగాలని అన్నారు సందర్భంగా సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ గుద్దేటి సరితను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి లక్ష్యంతో కష్టపడి చదివితే ఉన్నత విజయాలు సాధించవచ్చు అని సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీను వార్డు నెంబర్ సభ్యులు గుద్దేటి కిష్టాల్ పురుషోత్తం చారి రమేష్ రాఘవరెడ్డి కొండల్ పాలాది మల్లేశ్వరి రిటైర్డ్ ఆర్మీ శ్రీనివాసులు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంగళగిరి శ్రీను గ్రామపంచాయతీ సిబ్బంది లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై అనుచితవ్యాఖ్యలు చేసిన హౌలే ప్రసాద్ పై దేశ ద్రోహి కేసు పెట్టాలి

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026



కోటగిరి మండల కేంద్రంలో మాలల మహా ధర్నా ఈ సందర్బంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కులాలను మతాలకు అతీతంగా అన్ని వర్గాలకై అలోచించి భీద భడుగు ప్రజల శ్రేయస్సు గురించి, మహిళలకు సమానత్వాన్ని కల్పించి రాసిన రాజ్యాంగంపై హౌలే ప్రసాద్ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ ను అయన రాసిన రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన హౌలే ప్రసాద్ పై దేశ ద్రోహి కేసు నమోదు చేయాలని కోటగిరి అంబేద్కర్ చౌరాస్తాలో మాలలు బైఠయించి నిరసన వ్యక్తం చేస్తూ హౌలే ప్రసాద్ పై చట్టరీత్యా చర్యలు తీసుకుని అతనిని కఠినంగా శిక్షించాలని ర్యాలీగా వెళ్లి స్థానిక పోలీస్ స్టేషన్ లో పిరియాదు చేసి హౌలే ప్రసాద్ పై కోటగిరి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయాలని ఎస్ ఐ శ్రీనివాస్ యాదవ్ తో మాలలు అన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ మాలల అధ్యక్షులు మీర్జాపూర్ చిన్న సాయన్న,ఉపాధ్యక్షులు పుప్పాల సైదయ్య,కోటగిరి అధ్యక్షులు బేగరి రాములు,మాజీ ఎంపీటీసీ మారుతీ,పాల గంగారాం,కాలే సాయిలు,జంగం సాయిలు,లింగాపూర్ వార్డు నంబర్ నీరడి రవి,పుప్పాల శివశంకర్, శామ్ రావ్,గైని గజానంద్, మోరే జీవన్, గైని శంకర్,నీరడి సంజీవ్,గోపి,దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## జగిత్యాల అన్నపూర్ణ చౌరస్తాలో ఘనంగా శ్రీకృష్ణ వేడుకలు పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాలా జ్యోతి లక్ష్మణ్





ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

జగిత్యాల పట్టణంలోని అన్నపూర్ణ చౌరస్తాలో గత 40 సంవత్సరాలుగా బెస్తుల ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న శ్రీకృష్ణ వేడుకలు ఈ ఏడాది కూడా ఘనంగా జరిగాయి.


ఈ వేడుకల్లో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, కౌన్సిలర్ అరవ లక్ష్మి, కొండ జగనన్న టీం సభ్యులు, ముఖ్య నాయకులు, హిందూ బంధువులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీకృష్ణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, గత నాలుగు దశాబ్దాలుగా అన్నపూర్ణ చౌరస్తాలో శ్రీకృష్ణ వేడుకలను ఎలాంటి ఆటంకాలు లేకుండా సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఏడాది భక్తులు, హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేస్తున్నారని పేర్కొన్నారు.

శ్రీకృష్ణుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నాయకులు, నిర్వాహకులు ఆకాంక్షించారు. భక్తుల పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో అన్నపూర్ణ చౌరస్తా ఆధ్యాత్మిక సందడితో కళకళలాడింది.

భక్తుల విశేష స్పందనతో శ్రీకృష్ణ వేడుకలు ఘనంగా, విజయవంతంగా ముగిశాయి.

## కృష్ణ మందిరంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026



డివిజన్ కేంద్రంలో ఉన్న మురళీకృష్ణ మందిరంలో కృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకాలు, భక్తులచే సామూహిక గోత్రనామార్చనలు చేసి తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ వేడుకల్లో లితొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, కౌన్సిలర్ భూసాని జయమ్మ ఉప్పలయ్య, ఆలయ నిర్వాహకులు సుందర సత్సంగ్ అధ్యక్షులు ఏ.మోహన్ రెడ్డి, లక్ష్మీ నరసింహారావు, కృపాక రాజు,జమున,రమేష్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి అంగరంగ వైభవంగా శ్రావణ మాస వేడుకలు.



కరెన్సీ నోట్లతో అలంకరించిన ప్రధాన అర్చకులు.
ఆరుట్ల శ్రీకాంతాచార్యులు.

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

భక్తుల కోర్కెలు తీర్చే కలియుగ దైవం భక్తుల ఇలవేల్పు తొర్రూర్శ్రీవెంకటేశ్వరస్వామిదేవాలయంలో,శ్రావణమాసం ఆఖరి శనివారం ఉత్సవాలను దేవాలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల శ్రీకాంతాచార్యులు, శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులకు కనువిందు కలిగేటట్లు కరెన్సీ నోట్లతో అలంకరించి భక్తుల అన్ని కష్టాలు తీర్చి అందరిని సౌభాగ్యవంతులుగా చేసే విధంగా శనివారం నాటి భక్తులకు ఆ వెంకటేశ్వర్లు దివ్యదర్శనం,కలిగించినారు. భక్తుల ఆనందోత్సవాలకు అవధులు లేని విధంగా భక్తుల గోత్రనామాలతో పూజలు జరిపించి ఆ దైవ కటాక్షంఅందరిపై,కలియటట్లు చూడాలనిఆ,దేవదేవుని ప్రార్థించినారు.

## ఉపాధ్యాయుల త్యాగాలు మరువలేనివి

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026





భారతదేశ మొదటి ఉపరాష్ట్రపతి, ప్రఖ్యాత తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలను ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 204ఎ రీజనల్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు పిలుపునిచ్చారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని శనివారం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వాసవి క్లబ్ లక్ష్మి చెన్నకేశవ ఆధ్వర్యంలో గురు పూజోత్సవం (ఉపాధ్యాయ దినోత్సవం) వేడుకలో ముఖ్య అతిది గాచెన్నకేశవరావుపాల్గొనిప్రసంగిస్తూఉపాధ్యాయుడి గా జీవితాన్ని ప్రారంభించి, దేశ అత్యున్నత పదవి అయిన రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన మహనీయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్" అని కొనియాడారు. ఆయన పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. సమాజంలో విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే ప్రధాన పాత్ర అని, ఒక మంచి సమాజ నిర్మాణానికి పునాది గురువులేనని కొనియాడారు. కేవలం పాఠ్యపుస్తకాల బోధనే కాకుండా, విద్యార్థులలో నైతిక విలువలు, దేశభక్తి, సేవా భావాన్ని పెంపొందించే బాధ్యత గురువులపైనే ఉందని పేర్కొన్నారు. కేవలం మార్కులు, డిగ్రీలే కాకుండా విద్యార్థులలో మానవతా విలువలు, దేశభక్తి, బాధ్యతాయుత భావాలను నూరిపోసే మహోన్నత బాధ్యత గురువులదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు భవనాసి రవితేజ, ప్రధాన కార్యదర్శి కొత్తూరు చందు, బచ్చు రాజ్ కుమార్, క్లబ్బు వ్యవస్థాపక అధ్యక్షులు తిరివీధి వెంకట నాగేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఉపాధ్యాయురాలు కె విజయలక్ష్మి పండిత్, వై భవాని, పి మాధవి, ఎం చరిత, పి రజినీకాంతం లను దృశ్యాలవ తో ఘనంగా సత్కరించి మేమెంటో లు అందజేశారు.

## అసిస్ట్ ఆధ్వర్యంలో ఎడ్లపాడులో గ్రీన్ అంబాసిడర్ల ఆరోగ్య శిబిరం & వెల్‌బీయింగ్ కార్యక్రమం..



ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

ఎడ్లపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అసిస్ట్ సంస్థ, ఐటీసీ ఎం ఎస్ కె సహకారంతో మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్ల కోసం వెల్‌బీయింగ్,ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్లకు ఆరోగ్య పరీక్షలు,అవసరమైన మందుల పంపిణీ, ప్రభుత్వ బీమా పథకాలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా అసిస్ట్ ఎస్ డబ్ల్యూ ఎం కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో గ్రామీణ ఘన వ్యర్థాల నిర్వహణలో అసిస్ట్ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను,గ్రీన్ అంబాసిడర్ల సంక్షేమం కోసం చేపడుతున్న చర్యలను వివరించారు. అనంతరం ఆయన గ్రీన్ అంబాసిడర్లకు ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకాల గురించి అవగాహనకల్పించారు. పథకం కింద సంవత్సరానికి రూ. 20 ప్రీమియం చెల్లిస్తే రూ. 2 లక్షల వరకు ప్రమాద బీమా కవరేజ్ అందుతుందని, 18 నుంచి 70 సంవత్సరాల వయస్సు గల వారు అర్హులని తెలిపారు. అదేవిధంగా కింద రూ. 436 ప్రీమియంపై రూ. 2 లక్షల జీవిత బీమా అందుతుందని, 18 నుంచి 50 సంవత్సరాల వయస్సు గలవారు ఈ పథకానికి అర్హులని వివరించారు.

అనంతరంనిర్వహించిన ఆరోగ్య శిబిరంలో ఎడ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు,సిబ్బంది గ్రీన్ అంబాసిడర్లకు ఆరోగ్య పరీక్షలు చేసి, అవసరమైనమందులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎడ్లపాడు ఎంపీడీవో హేమలత పాల్గొని, గ్రీన్ అంబాసిడర్లందరికీజీతాలుచెల్లించినట్లుతెలిపారు. గ్రామాల్లో వ్యర్థాలను క్రమం తప్పకుండా సేకరించాలని,స్వచ్ఛ రథం,ఐ వి ఆర్ ఎస్ కాల్స్‌కు ప్రజలు స్పందించేలా అవగాహన కల్పించాలని సూచించారు.

అసిస్ట్ చిలకలూరిపేట కోఆర్డినేటర్ వెంకయ్య మాట్లాడుతూ,వ్యర్థాల సేకరణలో భద్రతా జాగ్రత్తలు పాటించాలని,గ్రీన్ అంబాసిడర్లు సమయపాలన పాటించడంతో పాటు గృహ స్థాయిలోనే వ్యర్థాలను వేరు చేసే విధానంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎడ్లపాడు ఎంపీడీవో హేమలత, డిప్యూటీ ఎంపీడీవో జాకీర్ హుస్సేన్, పీహెచ్సీ వైద్యులు, అసిస్ట్ కోఆర్డినేటర్ వెంకయ్య, అసిస్ట్ ఎస్ డబ్ల్యూ ఎం కోఆర్డినేటర్ శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్స్ బొల్లయ్య, యేసోబు, గ్రీన్ అంబాసిడర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 10న టిజిఈజెఎసి హైదరాబాద్ లో మహాధర్నా విజయవంతం చేయాలి...

**-హామీల అమలుకై మహాధర్నా కు ముందే ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరపాలి...**

**-ఆర్యుపిపిటిఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ డిమాండ్...**

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026



తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు టిజిఈజెఎసి ఆధ్వర్యంలో ఈనెల 10న హైదరాబాద్ చేపట్టే మహాధర్న గోడపత్రికను టిజిఈజెఎసి జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి అధ్యక్షతన ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ (ఆర్యుపిపిటిఎస్) జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ మాట్లాడుతూ గత 32 నెలలుగా పెండింగ్‌లో ఉన్న డీఏలు, పీఆర్సీ, బకాయి బిల్లులు, ఈహెచ్ఎస్, హెల్త్ కార్డులు, ఉద్యోగుల ఆర్థికఆరోగ్య భద్రత తదితర సమస్యలకు పరిష్కారం చూపాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన నెల మొదటి తేదీకే జీతాలు అనేది అన్ని సమస్యలకు పరిష్కారం కాదని, పెండింగ్ డీఏల చెల్లింపు, పీఆర్సీ అమలు వంటి హామీలను నెరవేర్చాలని, గతంలో ఉద్యోగ ఉపాధ్యాయులను నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వాలు ఎదుర్కొన్న పరిణామాలను గుర్తు చేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగుల సహనాన్ని బలహీనతగా భావించవద్దని హెచ్చరించారు. ఆగస్టు 27న జిల్లా కేంద్రాల్లో నిర్వహించిన ధర్నాలకు భారీ స్పందన లభించగా, సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో మహాధర్నాకు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు సిద్ధమవుతున్నాయని,మహాధర్నాకు ముందే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఉద్యోగ సంఘాల నాయకులతో నేరుగా చర్చలు జరిపి, సమస్యలను విని, కాలపరిమితితో కూడిన పరిష్కార కార్యాచరణను ప్రకటించాలని, ఉద్యోగులతో యుద్ధం కాదు.. సంభాషణ కావాలి. ఉద్యోగులు ప్రభుత్వానికి శత్రువులు కాదు.. ప్రభుత్వ విజయానికి ఉద్యోగులే బలం" అని అన్నారు. సెప్టెంబర్ 10న జరిగేది ఉద్యోగుల మహాధర్నానా? లేక సమస్యల పరిష్కారంతో విజయోత్సవ సభనా? అనేది ప్రభుత్వ నిర్ణయంపైనే ఆధారపడి ఉందని, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రజా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో జనరల్ సెక్రటరీ కందుకూరి రవి రవిబాబు, టిఎన్జివో ఎడ్యేషన్ ఫోరం జిల్లా శాఖ అధ్యక్షులు కైతోజు సుగుణాకర్, ఫైనాన్స్ సెక్రటరీ సాహేద్ బాబు, కోకన్వినర్ యండి వకీల్, టిజిఈజెఎసి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రచ్చగల్లి ప్రాథమిక పాఠశాలలో ఆకట్టుకున్న గురుపూజోత్సవ వేడుకలు.


**-కే.కృష్ణమోహన్ సార్ కు అపూర్వ సత్కారం.**


**-గురుభక్తి చాటుకున్న పూర్వ విద్యార్థులు.**

**-ఉపాధ్యాయునికి పాదాభివందనం,ఘన సన్మానం.**

**-పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన కృష్ణమోహన్‌కు పూర్వ విద్యార్థుల శుభాకాంక్షలు.**

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026 :





ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోటగిరి మండల కేంద్రంలోని రచ్చగల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కే.కృష్ణమోహన్‌కు పూర్వ విద్యార్థులు శనివారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా గురుభక్తిని చాటుకుంటూ ఆయనకు పాదాభివందనం చేసి,శాలువాతో సత్కరించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలుతెలియజేశారు. ఇటీవల కాలంలో పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా కూడా పూర్వ విద్యార్థులు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ. ఉపాధ్యాయ దినోత్సవ వేళ మా గురువుగారిని సత్కరించుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నాం. ఉపాధ్యాయ వృత్తిలో మా గురువు సేవలు మరువలేనివని. పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితుల కావడం మాకెంతో గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో మా గురువు కే.కృష్ణమోహన్ సర్ మంచి పదవులు చేపట్టి మరింత ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ ఉపాధ్యాయ వృత్తికి వన్నె తేవాలని మనసారా ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలోపూర్వవిద్యార్థులుప త్రి.సతీష్,ఏముల.నవీన్, ఆలపాటిహరికృష్ణ, నీరడి.భూమయ్య, కప్ప.సాయిలు,వై.అనిల్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ కులకర్ణి,సీనియర్ నాయకురాలు శ్యామల కులకర్ణి, సీనియర్ నాయకులు మార్నెల్లి ప్రకాష్ పటేల్,పిఆర్టియు కోటగిరి మండల ప్రధాన కార్యదర్శి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు డీ.ఉదయ చందర్,ఉపాధ్యాయ బృందం,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

ఆదివారం ,సెప్టెంబర్,06, 2026

www.trinetnews.com

# కేజీబీవీలో షేర్ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ (జెఆర్సి) ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన






ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. 'షేర్' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ (జెఆర్సి)విభాగం అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జెఆర్సి) మహబూబాబాద్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చైల్డ్‌వెల్ఫేర్‌కమిటీచైర్ పర్సన్ నాగవానిమాట్లాడుతూ.. సమాజంలోపేరుకుపోయినసామాజిక అసమానతలు, అనాచారాల నిర్మూలనలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. కేవలం పుస్తకాల్లోని చదువునే కాకుండా, పిల్లలను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయులకే ఉందన్నారు. సమాజంలో బాల్యవివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, వివక్ష వంటి సామాజిక రుగ్మతలను రూపుమాపడంలో గురువుల పాత్ర ఎనలేనిదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం జూనియర్ కళాశాల ఉపాధ్యాయులందరినీ శాలువాలతో సత్కరించారు.అనంతరం షేర్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ శ్రీకాంత్ రెడ్డి విద్యార్థినులకు 'బాల్య వివాహ రహిత భారత్' అంశంపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఆపదలో ఉన్నప్పుడు లేదా బాల్య వివాహాల సమాచారం తెలిసిన వెంటనే 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్), 181 (మహిళా హెల్ప్‌లైన్) నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు

అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ న్యాయవాది చెన్న మల్లా రెడ్డి, అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సెల్ రాజకృష్ణ లు మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు పోషిస్తున్న పాత్రను కొనియాడారు. తల్లిదండ్రులు జన్మనిస్తే.. ఉపాధ్యాయులు ఆ జీవితానికి ఒక సార్ధకతను, మార్గాన్ని చూపిస్తారని హితవు పలికారు. గురువులను గౌరవించడం ద్వారానే విద్యార్థులు ఉన్నతమైన సంస్కారాన్ని అలవర్చుకోగలరని అన్నారు మాట్లాడుతూ..సమాజంలో పేరుకుపోయిన సామాజిక అసమానతలు, అనాచారాల నిర్మూలనలో అన్నారు. కేవలం పుస్తకాల్లోని చదువునే కాకుండా, పిల్లలను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయులకే ఉందన్నారు. సమాజంలో బాల్యవివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, వివక్ష వంటి సామాజిక రుగ్మతలను రూపుమాపడంలో గురువుల పాత్ర ఎనలేనిదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం జూనియర్ కళాశాల ఉపాధ్యాయులందరినీ శాలువాలతో సత్కరించారు.

బాధితులకు అవసరమైన న్యాయ సహాయాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉచితంగా అందిస్తుందని పేర్కొన్నారు ఉచిత న్యాయ సలహా మరియు సహాయం కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 15100 ను సంప్రదించవలెనని కోరారు . ఈ కార్యక్రమం లో కేజీబీవీ ప్రత్యేక అధికారిణి భవాని 'సఖి' నుండి షాజన్,లవన్య , షేర్ జెఆర్సి కమ్యూనిటీ మొబైలెజర్ రమేష్, సోమన్న,హిమబిందు, ఉమామహేశ్వరి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అచంప ల్లిప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు సన్మానం చేసిన సర్పంచ్ అరె తేజశ్రీ రాజశేఖర్

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026



ఆచంపల్లి గ్రామంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల బృందానికి గ్రామ సర్పంచ్ అరె తేజశ్రీ రాజశేఖర్ సన్మానం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ ఏలే స్వప్న మరియు ఉప సర్పంచ్ జక్కుల అనూష శ్రీనివాస్ మరియు వార్డు సభ్యులు సాయి విజయ్ రాకేష్ ఎల్లమ్మ నిర్మల మంజుల మరియు విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## హెచ్ఎఫ్ఎం చారిటీట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసరసరుకుల పంపిణీ తొర్రూరు,



ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

వరల్డ్ చారిటీ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లాకు చెందిన హెచ్ఎఫఎం చారిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండల కేంద్రంలోని పలువురు నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమమును ఉద్దేశిస్తూ హెచ్ఎఫ్ఎం ట్రస్ట్ ఫౌండర్ బిషప్ గుండెపాక వెంకన్న ఇశ్రాయేలు మాట్లాడుతూ నిన్నువలె నీ పొరుగు వారినికూడా ప్రేమించు , దయాదృష్టి కలిగి లేని వారికి నీకున్న దాంట్లో కొంచెం అయినా సహాయము చేయి అని యేసుప్రభువు చెప్పిన మాటలను బట్టి తమ హెచ్ఎఫ్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆళ్లపల్లి లో ఉన్న కొంతమంది పేద కుటుంబాలకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం స్థానిక హెచ్ఎఫ్ఎం ట్రస్ట్ నాయకులు కె రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎఫ్ఎం ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గుండెపాక సునీత, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు పడిశాల జాన్ విక్టర్,కందిపాటి రాంబాబు, మల్లెపాక ప్రణయ్, జి బాలు నాయక్, బ్రదర్ కోటేష్ బ్రదర్ రామయ్య , సిస్టర్ వసుమతి, సిస్టర్ శాంత, సిస్టర్ శిరోమణి, బ్రదర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గురువు అంటే కేవలం పాఠాలు చెప్పేవారు కాదు.. ఒక విద్యార్థి జీవితాన్ని తీర్చిదిద్దే శిల్పి!

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి, మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రజాప్రతినిధిగా బాధ్యతను నిర్వర్తిస్తూ తొర్రూర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన టీచర్స్ డే వేడుకలకు ముఖ్యఅతిథిగా సోమ రజినీ రాజశేఖర్ పాల్గొని, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే గొప్ప బాధ్యత గురువులదే అని పేర్కొన్నాను. ఉపాధ్యాయులు అందించే విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలు, నైతికత విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తాయని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఎవరికీ తీసిపోరు. సరైన ప్రోత్సాహం, అవకాశాలు, మార్గదర్శకత్వం అందితే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే సత్తా మన విద్యార్థుల్లో ఉంది. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని, గురువుల మార్గదర్శకత్వంలో కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చాను.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తుకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు ప్రజాప్రతినిధిగా నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డా. సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు ఘన నివాళులు

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులుడాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఉపాధ్యాయులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.భారత మాజీ రాష్ట్రపతి, తత్వవేత్త, ఆదర్శ ఉపాధ్యాయుడు డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులకు జ్ఞానం, వివేకం అందిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో అమూల్యమైనదని అన్నారు. ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో గురువుల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.దేశ ప్రగతికి బాటలు వేస్తున్న ఉపాధ్యాయుల జ్ఞానం, మార్గదర్శనం, అంకితభావం ప్రతి విద్యార్థి జీవితంలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు.

ఈ కార్యక్రమంలో మరిపెడ మండల అధ్యక్షులు గుగులోత్ రవి నాయక్, మున్సిపల్ చైర్మన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాలం సునీత రవీందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు రామ్ లాల్, వార్డు కౌన్సిలర్లు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పాం దువ్వ గ్రామంలో అంగన్వాడి టు లో ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ గారి జయంతి



ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

పాందువ్వగ్రామం అంగన్వాడి 2 లోసర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలతో నివాళు లర్పించారుఉపాధ్యాయులు డి గోపాలం జూ లక్ష్మణ రాజుఎ సత్యవేణి గార్లకి విద్యార్థులు సుప్రియ పెద్దలు ఎం శ్రీరాములు మాదాసి గోపి ఉపాధ్యాయులు కి సన్మానం కార్యక్రమం అంగన్వాడి టీచర్ సత్యవేణి గారు నిర్వహించారు అనంతరం గోపి మాట్లాడుతూ సర్వేపల్లి రాధా కృష్ణన్ గారుఈ దేశ ముఖచిత్రం మార్చే శక్తి ఒక తరగతి గదిలో మాత్రమే ఉంది విద్య ద్వారానే ఈ దేశ అభివృద్ధి చెందుతుంది ఆయన ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలి మాట్లాడారు

## మెట్టుగూడ డివిజన్ లో కాంగ్రెస్ 1000 రోజుల పాలన సంబరాలు.ర్యాల రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుక కార్యక్రమం జరగబడింది

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అదం సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు సికింద్రాబాద్ డీసీసీ జనరల్ సెక్రటరీ ర్యాల రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మెట్టుగూడ డివిజన్‌లో ఘనంగా సంబరాలు నిర్వహించారు.

మెట్టుగూడ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదం సంతోష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేసి, టపాసులు



కాల్చి కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల ప్రజాపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు బెన్న, సీనియర్ నాయకులు జలందర్ రెడ్డి, గుంటి కృష్ణ, రఘుపతి రెడ్డి, ధీర్ సింగ్, నర్సింహ నాయక్, ప్రభాకర్, జాక్, శ్రీనివాస్, నర్సింగ్, జిత్తు, లక్ష్మీనారాయణ, లింగం, పొట్టి శ్రీను, కంటయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

అలాగే మహిళా నాయకురాళ్లు రమణి, భారతి, ఎలిజబెత్, రూత్ క్లారి, సుజాత, నిర్మల, కస్తూరి, సంతోషి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వివిధ శుభ కార్యాల్లో పాల్గొన్నరమావత్ రవీంద్ర కుమార్ నాయక్.-కేతావత్ బీల్యా నాయక్.

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026



దేవరకొండ లో గల సాయిరమ్య పంక్షన్ హాల్ లో తగుళ్ళ సైదులు --చైతన్య గారి వివాహం అలాగే కొండ భీమన పల్లి పంక్షన్ హాల్ లో మాండన్ లలిత బాయి, లక్ష్మణ్ సింగ్ గారి కూతురు సుస్మిత --పవన్ సింగ్ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ గారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు టివిఎన్ రెడ్డి, కౌన్సిలర్ రూప్ల నాయక్,ముదిగొండ మాజీ సర్పంచ్ జయింద్ రెడ్డి, బారు శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు యాదవ్, గుండాల వెంకట్ యాదవ్,జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు సమృద్ధిగా కురవాలి...రైతులు సుభిక్షంగా ఉండాలి.

**- శ్రీ శ్రీ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామికి ఘనంగా వరుణాభిషేకం.**

**- ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి తీదేడు గ్రామ సర్పంచ్.**

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు పుష్కలంగా పండాలని ఆకాంక్షిస్తూ తీదేడు గ్రామ శ్రీ శ్రీ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో వరుణాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలుపూజలునిర్వహించారు.ఆయురారోగ్యాలత ోసుఖసంతోషాలతో జీవించాలని ప్రకృతి అనుకూలంగా ఉండి సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని స్వామివారిని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజల సంక్షేమం రైతుల అభివృద్ధి గ్రామ సుభిక్షం కోసం స్వామివారిని ప్రార్థించామని తెలిపారు ప్రజలందరూ



ఐకమత్యంతో ఉండి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సురభి ప్రభాకర్ శర్మ,ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్,మాజీ ఉప సర్పంచ్లు ఉలుపాల శేఖర్ రెడ్డి,సోనగంటి గోవర్ధనాచారి, పిఎసిఎస్ డైరెక్టర్ తిరుమణి పాపయ్య,గ్రామ పాలక వర్గం సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్,రెడ్డి పద్మ పరమేష్,మర్ల యాదగిరి, శివర్ల పర్వతాలు యాదవ్,గ్రామ పెద్దలు మద్రు రామారావు,ఉలుపాల పురుషోత్తం రెడ్డి,సిమర్ల శ్రీను యాదవ్,మద్రు శ్రీనివాస రావు,మద్రు సురెందర్ రావు,కాయితి



బచ్చిరెడ్డి,జూలురిశ్రీధర్,దాసరితిరుపతయ్య,వీరమల్లవె ంకటయ్య,శివర్ల రాములు,మద్రు జనార్దన్ రావు,సిమర్ల నర్సింహా,మెరిక శంకరయ్య,మెరిక శంకర్,నేలపట్ల అనిల్,కాయితి బుచ్చిరెడ్డి, బొడ్డు లక్ష్మయ్య,బొడ్డు శ్రీశైలం,బొడ్డు సంతోష్,రాశిక మల్లయ్య,రాశిక యాదయ్య,రాశిక సైదులు,మునగాల అశోక్, పంగసత్తయ్య, మెండెమల్లయ్య, రాశిక వెంకటయ్య,మునగాల లక్ష్మణ్,శివర్ల ప్రవీణ్, బొడ్డు కిరణ్,భక్తులు, మహిళలు,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గురువులే సమాజ నిర్మాణానికి మార్గదర్శకులు – వాసవి స్కూల్ డైరెక్టర్ రాజేశ్వర్





ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

భైంసా పట్టణంలోని వాసవి హై స్కూల్ లో భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ రాజేశ్వర్ మాట్లాడుతూ... "ఒక విద్యార్థి భవిష్యత్తును మార్చగల శక్తి గురువుల్లోనే ఉంది. గురువు కేవలం పాఠాలను బోధించే వ్యక్తి మాత్రమే కాదు, విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి అతని లక్ష్యానికి దిశానిర్దేశం చేసే శిల్పి" అని అన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తమ గురువులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్, అకడమిక్ ఇంచార్జ్ సురేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ జిల్లా సెక్రెటరీ రాజేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో.రెండో ఫేస్ సార్ న్యూ ఓటర్లు ఫామ్ 6 డిస్ట్రిబ్యూషన్



ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్ ఈరోజు రెండో ఫేస్ కార్యక్రమం లో భాగంగా మెట్టుగూడ కాంగ్రెస్ పార్టీ హెల్ప్ డిస్క్ ఎరుపాటు చేసి ఓటర్లు కి ఫార్మ్ 6 పంపిన చేసారు ఈ కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు , తూప్రాన్ రఘు ,గడ్డం మహి ,రాజన్ ,మరియు మహిళా నాయకురాలు రూత్ క్లారి, కస్తూరి, సంతోషి నిర్మల, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి మేడంకు బెస్ట్ టీచర్ అవార్డు



ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

మహబూబాబాద్: జిల్లా(సెప్టెంబర్ 05)కేంద్రంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల బాలికల కళాశాల బోటనీ లెక్చరర్ గా పనిచేస్తున్న కృష్ణవేణి మేడమ్ కు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విశిష్ట పురస్కారానికి ఎంపికయ్యారు. గత సంవత్సరం కళాశాలలో ఇంటర్మీడియట్ 100% రిజల్ట్ సాధించి, మరియు పలువురు విద్యార్థులకు ఎంసెట్ , నీట్ ,వచ్చేలా కృషి చేసి విద్య మరియు సంక్షేమం కోసం కృషి చేస్తున్నందుకు గాను ఆమెకు ఈ గుర్తింపు దక్కింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆర్ సి ఓ లక్ష్మీనారాయణ నాయక్ మరియు ప్రిన్సిపాల్ నాగేంద్రమ్మ వైస్ ప్రిన్సిపాల్ చేతుల మీదుగా

జిల్లా కేంద్రంలో నిర్వహించే వేడుకల్లో, ఈ ప్రతిష్టాత్మక అవార్డును కృష్ణవేణికి అందజేశారు. ఈ అవార్డు రావడం పట్ల కళాశాల సిబ్బంది, మార్గదర్శి బీఈడీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమ్మగాని అరుణ్ కుమార్, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విధి నిర్వహణలో నిబద్ధత చూపిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచినందుకు పలువురు ప్రజా ప్రతినిధులు అభినందనలు మరియు శుభాకాంక్షలు! తెలిపారు.

# ఆక్రిడియేషన్ పేరుతో విలేఖర్ల మధ్య చిచ్చు చిచ్చు పెట్ట వద్దు APJPS యూనియన్






ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

ఐడి కార్డ్ ఉన్న జర్నలిస్టులకు (విలేకరులు) రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక రైతీలకై పరిమిత సంఖ్యలో (ఎక్స్-జిల్లాలో ఒక పత్రికకు లేదా టీవీ ఛానల్ కు 100 మంది విలేకరులు ఉంటే వారిలో పది మందికి మాత్రమే ఆక్రిడియేషన్ ఇస్తుంది. అలాంటప్పుడు మిగిలిన 90 మంది ఎవరు వాళ్లు కూడా జర్నలిస్టులే కదా. డోన్ నియోజకవర్గంలో ఒక పత్రికకు ఒక మండలానికి ఇద్దరు అనుకున్నా మొత్తం 6 మంది విలేకరులు ఉంటే ఒకరికి మాత్రమే అక్రీడిటేషన్ రావచ్చు రాకపోవచ్చు.. అది ఊరికే ఎంత మాత్రం కాదు యాడ్స్ రూపంలో పెద్ద మొత్తం చెల్లించాలి.. 2027 నూతన సంవత్సర & సంక్రాంతి క్యాలెండర్ యాడ్స్

ఇక్కడే ఉంది అసలు లొల్లి.. ఈ అక్రిడిటేషన్ లేని వాళు ్ళ కూడా యాడ్స్ ట్రై చేస్తూ ఉంటారు. అప్పుడు సహజంగానే అక్రిడిటేషన్ ఉన్న వాళ్లకు మండుతుంది.. ప్రస్తుతం జరిగే సోది అంతా దీని గురించే. ఇది బ్రహ్మ పదార్థం ఎంత మాత్రమూ కాదని అందరికీ తెలుసు. ఈ అక్రిడిటేషన్ అన్నది ఒక కారణం మాత్రమే. మాకే మొత్తం యాడ్స్ కావాలి.

వార్తల సేకరణకు ఐడి కార్డును మించినది మరేదీ లేదు. ఈ రెండు ఉన్నా కూడా సొసైటీ కి ఏమైనా మేలు చేసే వాళ్ళు చాలా చాలా తక్కువ. ఉదయం లేచింది మొదలు ప్రభుత్వ కార్యాలయాలు. రాజకీయ నాయకులు.సౌండ్ పార్టీల చుట్టూ తిరుగుతూ సెల్ఫ్ అకౌంట్ చేసుకుంటూ ఉంటారు. చింతించాల్సిన విషయం ఇంకొకటి ఏమిటంటే 4 నెలల క్రితం మీడియా ఐడి & అక్రిడిటేషన్ తీసుకున్న వాళ్ళు మేము సీనియర్లము అని చెప్పుకుంటారు. సందర్భం వచ్చింది కాబట్టి చెబుతున్నాను. నా వయసు 62 సంవత్సరాలు. నేను మీడియాలో చేయబట్టి 42 ఇయర్స్ నంద్యాల. విజయవాడ డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు మా టీవీ హైదరాబాద్ సుమాంజలి. విజయం. స్టూడియో రౌండ్అప్ ఫిల్మ్ ఇండస్ట్రీ లలో చేసినా ఇంత వరకు సీనియర్ అనే పదం వాడలేదు. మీడియాలో సీనియారిటీ కన్నా సిన్సియారిటీ.

నిజాయితీచాలా ముఖ్యం. నిజాయితీగా చేస్తా మంటే పైసా ఆదాయం ఉండదు. కానీ సొసైటీకి చాలా చేయవచ్చు. ప్రస్తుతం మీడియాలో సొసైటీ గురించి ఆలోచించే పరిస్థితి ఎవడికీ లేదు. ఎవడి గోల వాడిదే చూస్తున్నారు కదా. చాలామంది జర్నలిస్ట్ లకు అక్రిడిటేషన్ పలకడం కూడా రాదు. అయినా వాళ్ళు దాని గురించి మాట్లాడుతూ ఉంటారు..

# ఉండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సత్కారం..



ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

ఉపాధ్యాయుల సేవలు సమాజానికి ఎంతో విలువైనవని వక్తలు కొనియాడారు. లయన్స్ క్లబ్ ఉండి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శుక్రవారం స్థానిక లయన్స్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు.

క్లబ్ అధ్యక్షులు లయన్ ద్వారంపూడి నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జోన్ చైర్మన్ అబ్దుల్ గఫూర్, ఎంపీడీఓ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, లయన్ సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణ పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని వారు పేర్కొన్నారు.

అనంతరం మండలంలోని ఆరుగురు ఉపాధ్యాయులు – నడింపల్లి సుబ్బరాజు, ఇందుకూరి అనంత వరలక్ష్మి, సంకు ఉమారాణి, పోతుమూరి వెంకటేశ్వరరావు, విన్నకోట భారత లక్ష్మీదేవి, కొక్కిరిపాటి ఉషారాణిలను సన్మానించారు. కార్యక్రమంలో కార్యదర్శి రుద్రరాజు నరసరాజు, కోశాధికారి రూత్ కళ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు వెంటనే విడుదల చేయాలి.

**-జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి**

**-1,000 రోజుల కాంగ్రెస్ పాలనపై విద్యార్థులు, యువత మహా నిరసన**

**-దేవరకొండలో భారీ ర్యాలీ, మహాధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్.**

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్.**

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026





కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు పూర్తవుతున్నా విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆరోపించారు. విద్యార్థులు, యువత సమస్యల పరిష్కారం కోసం శనివారం దేవరకొండ పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్‌స్టాండ్ వరకు కొనసాగగా, అనంతరం అక్కడ మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని మాట్లాడారు....కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు, విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తోందని ఆయన అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు విడుదల కాక వేలాది మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల చదువులు మధ్యలోనే ఆగిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ప్రభుత్వం రూ.8,832 కోట్లు బాకీ పడిందని, వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కరోనా కష్టకాలంలోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏటా సుమారు రూ.2 వేల కోట్లను ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఖర్చు చేసిందని, పదేళ్లలో సుమారు రూ.20 వేల కోట్లు వెచ్చించి పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందేలా చర్యలు తీసుకుందని రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన ఫీజు బకాయిలను సైతం బీఆర్ఎస్ ప్రభుత్వమే చెల్లించిందని అన్నారు. నేడు ఫీజులు అందక రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రైవేట్ డిగ్రీ కాలేజీలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పెంచామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదమని రవీంద్ర కుమార్ అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు మూసివేయడం, గురుకులాల్లో విద్యార్థుల సమస్యలు, మరణాలు చోటుచేసుకోవడం, విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడ్లపైకి రావడం విద్యా ప్రమాణాల పెంపునకు నిదర్శనమా అని ప్రశ్నించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెలలు గడుస్తున్నా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కనీసం యూనిఫాంలు కూడా సకాలంలో అందించలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు.పాలిటెక్నిక్ విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు సమస్యగా మారిన జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేవలం రూ.5 వేల ఫీజుతో మూడేళ్లలో పూర్తయ్యే పాలిటెక్నిక్ విద్యను స్కిల్ యూనివర్సిటీ, పీపీపీ మోడల్ పేరుతో ప్రైవేటుపరం చేసే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1,000 కోట్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినా ఇప్పటి వరకు అమలు చేయలేదని రవీంద్ర కుమార్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలిటెక్నిక్ విద్యను ప్రోత్సహించడంతో పాటు ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకున్నామని గుర్తుచేశారు.ఉద్యోగాల విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మభ్యపెడుతోందని రవీంద్ర కుమార్ విమర్శించారు. మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి, ఖాళీల వివరాలు కూడా స్పష్టంగా లేని జాబ్ క్యాలెండర్‌ను అసెంబ్లీలో విడుదల చేశారని, అది జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్‌లెస్ క్యాలెండర్ అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 1.62 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు సుమారు 1617 వేల ఉద్యోగాలకే పరిమితమైందని ఆరోపించారు.కేసీఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలోనే గ్రూప్-1 నోటిఫికేషన్ ఇచ్చామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మభ్యపెడుతోందని అన్నారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజులు పూర్తయినా ఒక్క నిరుద్యోగికైనా ఆ భృతి అందించిందా అని ప్రశ్నించారు. ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని, మహిళలకు నెలకు రూ.2,500, అవ్వాతాతలకు రూ.4,000 పెన్షన్, పెళ్లికి తులం బంగారం ఇస్తామని ఇచ్చిన హామీల పరిస్థితి ఏమైందని నిలదీశారు.జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అశోక్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్ ప్రాంతాల్లోని నిరుద్యోగులతో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమా అని రవీంద్ర కుమార్ సవాల్ విసిరారు.

కాంగ్రెస్ నాయకులు కేసీఆర్ రాజీనామా చేయాలని రోడ్లపై ర్యాలీలు చేయడం కాదని, దమ్ముంటే ఎన్నికల హామీల అమలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి కోసం సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముందు ర్యాలీలు నిర్వహించాలని అన్నారు.ఆరు గ్యారెంటీల అమలులో పూర్తిగా విఫలమైన సీఎం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేయాలని రమావత్ రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధుల విడుదలతో పాటు విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు.గద్దెనెక్కి 1,000 రోజులైనా నిరుద్యోగ భృతి ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ గల్లా పట్టి నిలదీయాలని ఆయన విద్యార్థులు, యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, పల్లా ప్రవీణ్ రెడ్డి, మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, ఇస్లావత్ అభిషేక్, మండల అధ్యక్షులు పాత్లవత్ లక్ష్మణ్, కౌన్సిలర్లు పొట్ట మురళి, పొట్ట మధు, సర్పంచులు హరికృష్ణ, కిషన్, వెంకటేష్, ఇలియాస్ పటేల్, వాజిద్ పాషా, ముదిగొండ హరిదాస్, షేక్ జమీర్ బాబా, సయ్యద్, షేక్ ఇస్మాయిల్,పగిడిమర్రి సతీష్,ఎర్ర విజయ్, పుణ్యమూర్తి లింగం,పంది హరికృష్ణ,మూడవత్ రుప్లా, చాట్ల ప్రశాంత్, కొమ్ము ఉదయ్, తరి గోవర్ధన్, బత్తుల ఆంజనేయులు, అశోక్,శివ,అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠం మల్లికార్జున చౌదరికి మద్దతుగా అరికెర వాల్మీకుల స్పందన.

**- వైకుంఠం మల్లికార్జున చౌదరి వ్యాఖ్యలపై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు అరికెర వాల్మీకుల ఆగ్రహం.**

**-మల్లెల రంగడు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన అరికెర గ్రామ వాల్మీకి నాయకులు.**

**-ఇంటర్వ్యూలోని మాటలను కట్ చేసి, వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని మండిపాటు.**

**-వాల్మీకులపై ప్రేమ ఉంటే ఎస్టీ రిజర్వేషన్ బిల్లుపై కూటమి ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు.**

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

ఆలూరు నియోజకవర్గంలో రాజకీయ దుమారం చెలరేగుతోంది. సుమన్ టీవీ ఇంటర్వ్యూలో వైకుంఠం మల్లికార్జున చౌదరి వాల్మీకులను కించపరిచారంటూ ఆలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లెల రంగడు చేసిన ఆరోపణలను ఆలూరు మండలం అరికెర గ్రామానికి చెందిన వాల్మీకి నాయకులు తీవ్రంగా ఖండించారు. మల్లికార్జున చౌదరి ఏనాడూ వాల్మీకులను కించపరిచేలా మాట్లాడలేదని, ఇంటర్వ్యూలోని మాటలను వక్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వాల్మీకులపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎస్టీ హామీని నెరవేర్చేలా పోరాడాలని హితవు పలికారు.

ఆలూరు నియోజకవర్గ నాయకుడు వైకుంఠం మల్లికార్జున చౌదరి సుమన్ టీవీ ఇంటర్వ్యూ వేదికగా మాట్లాడిన మాటలపై కొందరు ఉద్దేశపూర్వకంగా రాద్ధాంతం చేస్తున్నారని అరికెర వాల్మీకి నాయకులు ధ్వజమెత్తారు. నాటి పరిస్థితులపై ఒక ఆర్టికల్‌ను విశ్లేషిస్తూ చెప్పిన వ్యాఖ్యలను కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం కట్ చేసి, సోషల్ మీడియాలో వక్రీకరిస్తూ ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. వైకుంఠం మల్లికార్జున చౌదరిని కర్నూలు నుంచి వచ్చేటప్పుడు అడ్డుకుంటామన్నారు. అదే పని మీరు ఆలూరు కి వచ్చినప్పుడు మేము చేస్తే ఎలా ఉంటాదో ఆలోచించుకోండి, ఒకరిపై మాట్లాడేటప్పుడు అన్ని విధాలుగా ఆలోచించి మాట్లాడాలి అని అన్నారు.

గతంలో ఫ్యాక్షన్ రాజకీయాల్లో నలిగిపోయి అగ్రకులాల నాయకులు ఆధిపత్య పోరు లో వాల్మీకి కుటుంబాల భర్తలు కొడుకులు చేయని నేరానికి జైలు పాలు అయితే అలాంటి కుటుంబాలను ఆదరించిన ఘనత వైకుంఠం కుటుంబానికి ఉందన్నారు. వైకుంఠం మల్లికార్జున చౌదరి కుటుంబం ఎల్లప్పుడూ అలాంటి కుటుంబాలను ఆదుకుంటూ వచ్చిందని గుర్తుచేశారు. పేద వాల్మీకి బిడ్డలను కార్పొరేట్ విద్యాసంస్థల్లో చేర్పించి ఉన్నత చదువులు చదివించిన ఘనత వారిదని కొనియాడారు. గతంలో ఎమ్మెల్యే విరుపాక్షిపై అక్రమ కేసులు బనాయించినప్పుడు ఈ నాయకులంతా ఎక్కడ దాక్కున్నారని ప్రశ్నించారు.

వాల్మీకుల సంక్షేమంపై నిజంగా ప్రేమ ఉంటే ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు పార్లమెంట్‌లో బిల్లు



పెట్టించాలని డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం కూటమి ప్రభుత్వాన్ని ముట్టడిస్తే తాము కూడా సంపూర్ణ మద్దతు ఇస్తామని, అలా కాకుండా లేనిపోని వివాదాలు సృష్టించి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని అరికెర వాల్మీకులు హెచ్చరించారు.

రాజకీయ ప్రయోజనాల కోసం వాల్మీకి సమాజాన్ని వాడుకోవద్దని, వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని ఆలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లెల రంగడుకు అరికెర వాల్మీకి సంఘ నాయకులు హితవు పలికారు..

# జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి



ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

ఈనెల 12 న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఎఫ్ఎసి సెక్రెటరీ శ్రీమతి ఆర్ సిరి సౌజన్య గారు పాత్రికేయులు సమావేశంలో వెల్లడించారు.

శనివారం మెదక్ జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. న్యాయస్థానాల చుట్టూ ఏళ్ల తరబడి తిరుగుతూ సమయం, ధనం వృథా చేసుకునే కంటే.. పరస్పర అంగీకారంతో సమస్యలను ముగించుకునే రాజీ మార్గమే కక్షిదారులకు నిజమైన రాజమార్గం అన్నారు. ప్రజలకు త్వరితగతిన, అత్యంత సులభంగా, తక్కువ ఖర్చుతో చట్టబద్ధమైన న్యాయం అందించడమే లక్ష్యంగా ఈ నెల 12 న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను ప్రజలు, కక్షిదారులు సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ జాతీయ లోక్ అదాలత్లో పెండింగ్లో ఉన్న సివిల్ కేసులు, భూసేకరణ కేసులు మున్సిపల్ ఇన్సూరెన్స్, బ్యాంకు కేసులను కూడా ఎటువంటి ఖర్చులు లేకుండా సత్వర న్యాయం పొందవచ్చని తెలిపారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
ఆదివారం ,సెప్టెంబర్,06, 2026
www.trinetnews.com

## ఇందిరాపార్కు వద్ద ఉపాధ్యాయులు ధర్నా చేస్తే బాధ కలిగింది: జవీ

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026



ఉన్నత స్థానాలలో ఉన్నవారు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం కొడంగల్‌లో మాట్లాడుతూ విద్యారంగంలో అనేక మార్పులు తీసుకువస్తున్నామని, తాను కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నానని తెలిపారు.
ఇటీవల ఇందిరాపార్కు వద్ద ఉపాధ్యాయులు ధర్నా చేయడం తనకు బాధ కలిగించిందని, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను పూర్తి చేశామని ఆయన పేర్కొన్నారు. అలాగే టీచర్ల బదిలీల విషయంలోనూ చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తామని సీఎం తెలిపారు.

## 24 హామీలు ఇచ్చి ఒకటి కూడా అమలు చేయలేదు: కేటీఆర్



ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

యూత్ డిక్లరేషన్‌లో 24 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. శనివారం కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు గుప్పించారు.
"నూట రోజుల్లో హామీలు అమలు చేస్తామని అన్నారు... కానీ ఇప్పటికి వెయ్యి రోజులు అయింది. బకాసురులులా తింటున్నారు, కుంభకర్ణులలా పడుకుంటున్నారు. అది తప్పు కాంగ్రెస్ వాళ్లు చేసింది ఏమీ లేదు. మళ్లీ కేసీఆర్ రాజీనామా చేయాలని మాట్లాడుతున్నారు. అసలు రాజీనామా చేయాల్సింది ఎవరు?" అంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు.

## రెవెన్యూ వ్యవస్థలో భూముల దోపిడీ జరుగుతోంది: మహేశ్వర్ రెడ్డి

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026



రాష్ట్రంలోని భూముల వ్యవహారంలో భారీ ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఆరోపించారు. శనివారం జరిగిన బీజేపీ ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 22-ఏ లో భూమలను చేర్చడం, తిరిగి వాటిని తొలగించడం వంటి చర్యలను అసలు ఏ ప్రాతిపదికన చేస్తున్నారో ప్రభుత్వం వెంటనే స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో 'ధూ భారతి' పేరుతో భూముల దోపిడీ యథేచ్ఛగా సాగుతోందని మండిపడ్డారు. ఇదే సమయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై '50-50' వ్యవహారాలకు సంబంధించి పలు తీవ్రమైన ఆరోపణలు గుప్పించారు. ఆయన వ్యాపారాలు, ఆస్తులకు సంబంధించిన అంశాలపై కూడా ఈ కార్యక్రమంలో పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

## పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళన.. కేటీఆర్ మద్దతు



ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చ వివాదాస్పద 97 జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ విద్యార్థులు తీవ్ర స్థాయిలో ఆందోళనలు మరియు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగానే శనివారం రోజున సికింద్రాబాద్ సంగీత్ జంక్షన్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేయడం జరిగిందని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి.
ఈ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వయంగా స్పందించి ఆందోళన చేస్తున్న విద్యార్థులతో ఫోన్‌లో మాట్లాడి వారికి తమ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ప్రభుత్వ తప్పుడు విధానాల వల్ల నష్టపోతున్న విద్యార్థులకు జీవో 97 పూర్తిగా రద్దయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, విద్యార్థుల పక్షాన భవిష్యత్తులో కూడా బలమైన పోరాటం చేస్తామని కేటీఆర్ వారికి గట్టి భరోసా కల్పించారు.

## రంగు మారిన నాగార్జునసాగర్ బ్యాక్‌వాటర్.. కెమికల్సే కారణమా?

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026



నాగార్జున సాగర్ జలాశయం పరిధిలోని దయ్యాల గండి వద్ద కృష్ణా జలాలు ఆకుపచ్చగా మారడంతో స్థానికంగా తీవ్ర ఆందోళన నెలకొంది. నీటి రంగు అకస్మాత్తుగా మారడానికి గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా కెమికల్స్ పారబోశారా అనే కోణంలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
అయితే, నీటి రంగు మారడానికి అసలు కారణం ఏమిటనేది ఇప్పటివరకు అధికారుల ద్వారా అధికారికంగా నిర్ధారణ కాలేదు. ఈ నేపథ్యంలో ఎస్ఈ మల్లికార్జునరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు వెంటనే ఆ ప్రాంతాన్ని పరిశీలించి, నీటి శాంపిల్స్ సేకరించారు. ఆ ల్యాబ్ రిపోర్ట్ వచ్చిన తర్వాతే నీరు రంగు మారడానికి అసలు కారణం ఏమిటనేది పూర్తి స్పష్టత వస్తుందని అధికారులు తెలిపారు.

## రాసి పెట్టుకోండి.. మీకు భవిష్యత్ లేదు..మీ బతుకులు చీకటిమాయమే మీకు అధికారం కలే

-ఈ నెలాఖరుకు సిరిసిల్లకు వస్తా.
-మా పాలనను చూసి బావ, బామ్మర్దులు గుక్క పెట్టి ఏడుస్తున్నారు
-సీఎం రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు

హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ 5:
రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో సీట్లు పెరిగితే 117 సీట్లలో గెలుస్తామని, సీట్లు పెరగకపోతే 97 సీట్లతో కాంగ్రెస్ గెలుస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. 2024 నుంచి 2034 వరకు పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని.. ఇదే బీఆర్ఎస్, బీజేపీలకు తన సవాల్ అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అనే మొక్కను ఏ ఎన్నికల్లోనూ తాను మొలవనివ్వనని హెచ్చరించారు. ఈ నెలాఖరుకు సిరిసిల్లకు వస్తా... మూడు రంగుల జెండా ఎగురవేస్తా.. వచ్చేనెల సిద్దిపేటపై దండయాత్ర చేస్తా.. కాస్కోవాలని సవాల్ చేశారు. నల్లగొండ జిల్లాలోని నకిరేకల్ నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి శనివారం పర్యటించారు. ఈ పర్యటనలో రూ.345 కోట్లతో 12 అభివృద్ధి పనుల శిలాఫలకాలను సీఎం ఆవిష్కరించారు. నకిరేకల్‌లో 100 పడకల ప్రభుత్వాస్పత్రిని ప్రారంభించారు. ఈ ఆస్పత్రిలో పలు విభాగాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు రఘువీర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, నకిరేకల్



ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.
మీరిచ్చిన రైతు రుణమాఫీ మిత్తిలకే సరిపోయింది..
'కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో గొప్ప పథకాలు అమలు చేస్తే కొంతమంది జీర్ణించుకోలేక.. ఊరూరు తిరుగుతున్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన... మా హయాంలోని వెయ్యి రోజుల పాలనను బేరీజు వేసుకోండి. మీరిచ్చిన రైతు రుణమాఫీ మిత్తిలకే సరిపోయింది. చివరి రైతు భరోసా వేస్తానని మోసగించి కేసీఆర్ గద్దె దిగారు. మీరు ఎగ్గొట్టిన రైతు భరోసా 32 నెలల్లో రూ.36 వేల కోట్లను రైతులకు మేము చెల్లించాం. ధాన్యం కొనుగోళ్లు, రైతు భరోసా, రుణమాఫీ 30 నెలల్లో చెల్లించాం. కోటి మంది ఆడబిడ్డలకు ఒక్కొక్కరికీ నెలకు రూ.10 వేల చొప్పున ఖర్చులు మిగిలాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం ఇందిరమ్మ రాజ్యంలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుంది. ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడం కోసం అన్ని పథకాల్లో వారిని భాగస్వామ్యం చేశాం. కేసీఆర్ ఏనాడైనా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారా. మేము ఇచ్చే పథకాలు ఏమైనా ఇచ్చారా.. ఫాంహౌస్‌కు పరిమితమైన కేసీఆర్ పిల్లి శాపనార్థాలకు ఉట్టి తెగదు. మీరే నోటిఫికేషన్లు ఇస్తే ఎందుకు మీ హయాంలో నియామకాలు చేపట్టలేదు. 72వేల ఉద్యోగాలను మొదటి ఏడాదిలోనే. దేశంలో ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది' అని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు.
కాకుల్లా ఊరు మీద బడి దోచుకునేందుకు తిరుగుతున్నారు..
కేసీఆర్ సీఎం అయితే హరీశ్‌రావు, కేటీఆర్‌లను మంత్రులను చేశారు. నేను సీఎం అయితే అందరికీ మంత్రి పదవులు, ఎంపీ పదవులు, ఎమ్మెల్సీలను చేశా. కేసీఆర్ సీఎం అయితే ఆయన విగ్రహం కోసం ఐదెకరాలకు కాంపౌండ్ పెట్టారు. కాకుల్లా ఊరు మీదబడి దోచుకునేందుకు తిరుగుతున్నారు. మా పాలనను చూసి బావ, బామ్మర్దులు గుక్క పెట్టి ఏడుస్తున్నారు. నాకు చదువు లేదని అంటున్నారు.. సంస్కారం ఉంది. కాబట్టే మీరు ఇలా ఉన్నారు. రాఖీ కట్టడానికి వచ్చిన సొంత చెల్లిని మెడబట్టి కేటీఆర్ గెంటారు. గుంటూరులో చదివిన నువ్వు తెలంగాణ కోసం ఏం చేశావ్. రాష్ట్రంలో కేసీఆర్ దోచుకున్న లక్ష కోట్లలో పది వేల కోట్లు ఇవ్వాల్సి వస్తుందని.. పార్టీ నుంచి, ఇంటి నుంచి ఆడబిడ్డను గెంటేశారు. మీరు మా ఆడబిడ్డలకు పథకాలు అందిస్తారా.?. సొంత ఆడబిడ్డను చూసుకోలేని వారు.. సమాజంలోని ఆడబిడ్డల బాగోగులు చూస్తారా.?. ఏ అంశంపై అయినా అసెంబ్లీలో చర్చించడానికి మేము సిద్ధం. మీరు అసెంబ్లీకి రావాలి. చేతనైతే తండ్రి, కొడుకులు అసెంబ్లీకి రావాలని... అన్ని విషయాలపై చర్చిద్దాం. కేసీఆర్ అసెంబ్లీకి రాకుండా రూ.22.1 కోట్లు జీతం తీసుకుని ఫామ్ హౌస్‌లో ఉన్నారు' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## మెట్టుగూడ డివిజన్ లో కాంగ్రెస్ 1000 రోజుల పాలన సంబరాలు.ర్యాల రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుక కార్యక్రమం జరగబడింది



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 5 :
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అదం సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు సికింద్రాబాద్ డీసీసీ జనరల్ సెక్రటరీ ర్యాల రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మెట్టుగూడ డివిజన్‌లో ఘనంగా సంబరాలు నిర్వహించారు.
మెట్టుగూడ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదం సంతోష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేసి, టపాసులు కాల్చి కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల ప్రజాపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు బెన్న, సీనియర్ నాయకులు జలందర్ రెడ్డి, గుంటి కృష్ణ, రఘుపతి రెడ్డి, ధీర్ సింగ్, నర్సింహ నాయక్, ప్రభాకర్, జాక్, శ్రీనివాస్, నర్సింగ్, జిత్తు, లక్ష్మీనారాయణ, లింగం, పొట్టి శ్రీను, కంటయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.
అలాగే మహిళా నాయకురాళ్లు రమణి, భారతి, ఎలిజబెత్, రూత్ క్లారి, సుజాత, నిర్మల, కస్తూరి, సంతోషి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉపాధ్యాయులు ఉత్తమ సమాజ నిర్మాతలు

- తెలంగాణ సీనియర్ సిటిజన్ అసోసియేషన్, కొత్తగూడెం సెక్రటరీ సురేష్ కుమార్.
- విశ్రాంత ఉపాధ్యాయులకు ఘన సన్మానం



ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026 జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, విద్యానగర్, కొత్తగూడెం వారి అసోసియేషన్ భవనంలో, సభ్యులందరి సమక్షంలో, విశ్రాంత ఉపాధ్యాయులు దేవరపు వెంకటేశ్వరరావు, చింతలపూడి వెంకన్న లను శాలువాలతో సత్కరించి, మెమోంటోలు అందజేయడం జరిగింది.
ఈ సందర్భంగా సెక్రటరీ సురేష్ కుమార్ మాట్లాడుతూ... ఉపాధ్యాయులు ఉత్తమ సమాజ నిర్మాతలని, భారత దేశం అభివృద్ధి చెందటానికి పునాది వేసే వారని, అలాంటి వారికి సన్మానం చేయడం అసోసియేషన్ కు గర్వకారణం గా భావిస్తున్నామని తెలిపారు. సన్మాన గ్రహీతలు డి. వెంకటేశ్వరరావు, సిహెచ్. వెంకన్న, రాందాస్ తండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ ప్రసాద్ లు మాట్లాడుతూ... అసోసియేషన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవసరమైనవి అందజేయడం జరుగుతుందని, అసోసియేషన్ కు అన్ని విధాలా సహాయ సహకారాలు వుంటాయని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో సభ్యులు బి. శివరామకృష్ణ, పాండురంగారావు, రామానుజ స్వామి, మైనేని నాగేశ్వరరావు, బోయపాటి నాగేశ్వరరావు, మోహన్ లాల్, అబ్దుల్ రషీద్, అక్కినేని మురళీకృష్ణ, ప్రవీణ్ కుమార్, జనార్ధన్ రావు, గురుమూర్తి, సత్యానందం, సూర్య నారాయణ, ఎస్. మల్లేశం , వెంకట్రావు, జోసెఫ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## ఖమ్మంపాడు ఉన్నత ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.

ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026

స్వయంపాలన దినోత్సవ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ సెప్టెంబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మధిర మండలం ఖమ్మంపాడు ఉన్నత ప్రాథమిక పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.
భారత మాజీ రాష్ట్రపతి, ఆదర్శ గురువు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో 05.09.26 స్వయంపాలన దినోత్సవాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ, గురువులందరికీ తమ పాఠశాల ఉపాధ్యాయ బృందం తరఫున ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆర్. బ్రహ్మారెడ్డి, ఎం.డి.



జమీర్, వి. లక్ష్మారెడ్డి, కె. సునీత, విశ్రాంత ఉపాధ్యాయులు షేక్ మదార్ పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ కోసం నిధులు మంజూరు
# బ్రహ్మపురి కాలనీ వాసుల హర్షం

హైదరాబాద్,నాచారం, సెప్టెంబర్05, ( ట్రైనెట్ న్యూస్)

శక్తి సాయినగర్ డివిజన్ పరిధిలోని బ్రహ్మపురి కాలనీలో భూగర్భ డ్రైనేజీ ఏర్పాటుకు రూ.14 లక్షలు మంజూరు కావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి సహకారంతో పనులు మంజూరైనట్లు తెలిపారు. డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.వి. కృష్ణ కిట్టు ఆధ్వర్యంలో శనివారం డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

గత పదేళ్లుగా బ్రహ్మపురి కాలనీ అభివృద్ధికి నోచుకోలేదని పేర్కొన్నారు. కాలనీలో నెలకొన్న డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు, తాగునీటి సమస్యలను మార్చిలో నిర్వహించిన ప్రజాపాలన--బస్తీబాట కార్యక్రమంలో పరమేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సమస్యలను పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారని చెప్పారు. భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం కావడంతో కాలనీవాసులు కొబ్బరికాయలు కొట్టి, మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చారి,



నరసింహగౌడ్, రాజిరెడ్డి, బాలరాజు, ఉపేందర్, భాష, సత్యనారాయణగౌడ్, సలీం, మల్లికార్జున్, రామ్‌రెడ్డి, రవికుమార్, సామిగౌడ్, రామ్మూర్తి, తిరుపతి, చంద్రమ్మ, సోయల్, నదీమ్, ఫిరోజ్‌ఖాన్, ధనంజయ, విజయరెడ్డి, కుమారస్వామి, రవీందర్, రాంప్రసాద్, నరేష్‌గౌడ్, రాజుగౌడ్, షేక్‌నూర్, షబ్బీర్, చేతన్, లక్ష్మణ్, లలిత, రజినిరెడ్డి, స్వీటీ, సఖి, బబిత, ప్రమీల, సానియా తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ జిల్లా సెక్రెటరీ రాజేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో.రెండో ఫేస్ సార్ న్యూ ఓటర్లు ఫామ్ 6 డిస్ట్రిబ్యూషన్



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 5 :

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి -- సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్ ఈరోజు రెండో ఫేస్ కార్యక్రమం లో భాగంగా మెట్టుగూడ కాంగ్రెస్ పార్టీ హెల్ప్ డిస్క్ ఎరుపాటు చేసి ఓటర్లు కి ఫార్మ్ 6 పంపిన చేసారు ఈ కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు , తూప్రాన్ రఘు ,గడ్డం మహి ,రాజన్ ,మరియు మహిళా నాయకురాలు రూత్ క్లారి, కస్తూరి, సంతోషి నిర్మల, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల దగా పాలనపై బీఆర్ఎస్ సమరభేరి






**పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి -- జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి -- యూత్ డిక్లరేషన్ హామీలు అమలు చేయాలి**

ట్రై నెట్ న్యూస్,సెప్టెంబరు05/:

కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల దగా పాలనను నిరసిస్తూ, పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని, పక్కాగా జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి ఆదేశానుసారం ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 2,000 మంది యువజనులు, విద్యార్థులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్



రెడ్డి,బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి, అన్ని మండలాల యూత్ అధ్యక్షులు,బిఆర్ఎస్వీ అధ్యక్షులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.యువత, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడకుండా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు.

# ఎల్ నినో ప్రభావానికి తోడుగా విద్యుత్ కోతలతో వరిపంటకు నీటి పారుదలలో సమస్యలుచేతికి అందివచ్చే సమయంలో నీటిలభ్యతలో అసౌకర్యాలు

**24గంటల విద్యుత్ లేక రైతుల ఇబ్బందులు**
**ట్యాంకర్లతో వరిపంటకు నీటిని పోయిస్తున్న రైతు మహేందర్ రెడ్డి**

ట్రై నెట్ న్యూస్, సెప్టెంబరు05/:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో బోరుబావులలో నీళ్లు తగ్గిపోవడం,విద్యుత్ లోవోల్టేజ్ వల్ల, విద్యుత్ కోతల వలన, వర్షాలు కురవక పోవడం వల్ల చేతికి అందివచ్చే సమయంలో నీళ్లు లేకపోవడంతో ట్యాంకర్లతో వరిపంటకు నీటిని పోయిస్తున్న రైతు తిమ్మాపురం గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ తుమ్మల మహేందర్ రెడ్డి. కనీసం రోజుకు 40-50 ట్యాంకర్ల నీటిని పోయిస్తున్నను అని రైతు మహేందర్ రెడ్డి ఆవేదనతో తెలిపారు.భుమిలో నీటి లెవల్ తగ్గిపోయింది. వ్యవసాయానికి ఇచ్చే 24 గంటల విద్యుత్తు 12గంటలకు తగ్గించారు,ఆ12 గంటల్లో వచ్చే విద్యుత్కు



కోతలు విధించటం వలన, వచ్చినప్పటికీ విద్యుత్ లోవోల్టేజ్ వలన మోటార్లు సక్రమంగా నడవలేకపోవడం వలన వరికి నీరు సరిపోవడం లేనందున ట్యాంకర్లతో నీటిని వరిపంటకు తడపడం జరుగుతుందని అన్నారు. అయినను సరిపడా నీటిని అందించలేక పోతున్నామనీ బాధతో పత్రికల వారికి తెలిపారు.ప్రజాప్రభుత్వం అని చెప్పుకోవడమే తప్ప రైతులకు చేసింది ఏమీ లేదని రైతు మహేందర్ రెడ్డి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

# వెల్మజాల జడ్పీ హైస్కూలులో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



ట్రై నెట్ న్యూస్, సెప్టెంబరు05/:

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామంలో శనివారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏఏపిసీ చైర్మన్ సౌజన్యంతో ఉపాధ్యాయ దినోత్సవం చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కురుమిళ్ళ కవితా శ్రీనివాస్, గ్రామ ఉపసర్పంచ్ కచ్చిగళ్ళ మహేందర్, పాఠశాల చైర్మన్ బొడ్డుపల్లి రేణుక మరియు వికలాంగుల హెల్పింగ్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు సింగారం రమేష్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులందరికీ పూలు మరియు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు మరియు అతిధులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి భారత దేశ చరిత్రను మార్చవచ్చని తెలిపారు.విద్య అన్నిటికి మూలం అని జీవితాంతం నేర్చుకుంటూనే ఉండాలని అదే విధంగా బాగా చదివి విద్యార్థులందరూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశించారు.

# ఆంధ్రప్రదేశ్ దేశంలో నంబర్ వన్‌గా ఉండాలంటే దానికి పునాది పాఠశాలల్లోనే సాధ్యశీ , భారత్ మళ్లీ విశ్వగురు స్థానానికి రావాలంటే దానికి ఉపాధ్యాయులే కీలకం

**రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య మంత్రి చంద్రబాబు కీలక సందేశం**
**(బై రాజా పెంటపాటీ బ్యూరో చీఫ్ ఏపీ)**

అమరావతి సెప్టెంబర్ 5 ట్రైనెట్ (ఏపీ)

విద్యార్థులను భవిష్యత్ ప్రపంచానికి సిద్ధం చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యా వ్యవస్థలో సమూల మార్పులు రావాలని ఆకాంక్షించారు.

పాఠశాల స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు కోర్సులను రీస్ట్రక్చరింగ్ చేయాల్సిన అవసరం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఏఐ, క్వాంటం, రోబోటిక్స్, డేటా అనలటిక్స్ వంటి ఆధునిక రంగాల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొనరు.

దేశ భవిత అయిన విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సాంకేతికతతో పాటు విద్యార్థుల్లో విలువలు, సంస్కృతి, దేశభక్తి, ప్రకృతి పట్ల ప్రేమను పెంపొందించాలని సూచించారు.

పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై మరింత పెరిగిందన్నారు. విద్య కేవలం థియరీకి పరిమితం కాకూడదని, విద్యార్థులు బయటకు వెళ్లి అనుభవపూర్వకంగా నేర్చుకునేలా అవకాశాలు కల్పించాలని సూచించారు.




పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యా విధానం ఉండాలనీ భవిష్యత్తును ముందుగానే ఊహించి నిర్ణయాలు తీసుకోవడం వల్లే ఐటీ విప్లవాన్ని అందిపుచ్చుకున్నామని సీఎం చెప్పారు. పాలనా సంస్కరణలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి అంశాలు తెలుగు వారిని అగ్రస్థానంలో నిలిపాయని పేర్కొన్నారు.

వచ్చే 10-15 ఏళ్లలో విభిన్నమైన భారతదేశాన్ని చూడబోతున్నామని అన్నారు.ఏడో తరగతి చదివే విద్యార్థులు సైతం ఏఐలో ప్రావీణ్యం సాధించేలా తీర్చిదిద్దాలని అన్నారు. ప్రతి పాఠశాలా మోడల్ స్కూల్‌గా మారితే కుటుంబాలు, గ్రామాలు, చివరకు దేశం మారుతుందని చెప్పారు.

2027 నాటికి రాష్ట్రంలో వంద శాతం అక్షరాస్యత సాధించాలనీ, భారత్ ప్రపంచంలో అగ్రస్థానంలో నిలవాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ దేశంలో నంబర్ వన్‌గా ఉండాలనీ ఆ లక్ష్యానికి పునాది పాఠశాలల్లోనే పడాలని, దాన్ని సాధించేది ఉపాధ్యాయులేనని అన్నారు.

ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో విద్యాబోధన సవాళ్లతో



కూడిన అంశంగా మారిపోయిందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. దీనికి పరిష్కారంగా ఆధ్యాత్మికతను, యోగా, ధ్యానం లాంటి ఉత్తమ పద్ధతుల్ని అలవాటు చేయాలని సీఎం పిలుపునిచ్చారు.

భారత్ మళ్లీ విశ్వగురు స్థానానికి రావాలంటే అది ఉపాధ్యాయుల వల్లే సాధ్యమని... విద్యార్థులను భవిష్యత్ నాయకులుగా తీర్చిదిద్దాలని సీఎం ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 175 మంది ఉపాధ్యాయులను ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సత్కరించారు. వారికి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్, ఎమ్మెల్సీ వర్లరామయ్య,ఎంపీ కేశినేని శివనాథ్ సహా విద్యాశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

రాజా పెంటపాటీ ట్రై నెట్ అమరావతి

# జర్నలిస్టుల ప్రతిభకు రాష్ట్ర ప్రభుత్వ పురస్కారం
# 2025 ఉత్తమ జర్నలిస్టు అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం -- 12 విభాగాల్లో పురస్కారాలు

అమరావతి సెప్టెంబర్ 5 ట్రైనెట్

జర్నలిజం రంగంలో విశేష సేవలందిస్తూ, వృత్తిపరమైన ప్రతిభను కనబరిచిన పాత్రికేయులను ప్రోత్సహించి,వారిసేవలను గుర్తించిగౌరవించేందుకు 2025 సంవత్సరానికి 12 విభాగాల్లో ఉత్తమ జర్నలిస్టు అవార్డులు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ అవార్డులకు అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు ఆయా విభాగాలకు చెందిన జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ ఒక ప్రకటనలో తెలిపారు.

అర్హులైన జర్నలిస్టులు తమ దరఖాస్తులను 2026 సెప్టెంబరు 28వ తేదీ సాయంత్రం 5.00 గంటల్లోగా పంపవలసి ఉంటుంది.

డైరెక్టర్,సమాచార పౌరసంబంధాల శాఖ,2వ అంతస్తు, ఎన్టీఆర్ పరిపాలన భవనం,పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్,విజయవాడ -- 520013.

కింది మూడు పురస్కారాలకు జర్నలిస్టుల నుంచి ప్రత్యేకంగా దరఖాస్తులు స్వీకరించకుండా, ఎంపిక కమిటీ తన విచక్షణాధికారంతో పురస్కార గ్రహీతలను ఎంపిక చేస్తుంది.

1. వి.ఆర్. నార్ల జీవిత సాఫల్య పురస్కారం
2. కొక్కు అహోబలరావు ఉత్తమ ఫోటో జర్నలిస్టు అవార్డు
3. మద్దూరి అన్నపూర్ణయ్య పేరిట రాష్ట్రంలోని చిన్న, మధ్యతరహా వార్తాపత్రికల సంపాదకులకు అందించే అవార్డు

దరఖాస్తుల ఆధారంగా కమిటీ ఎంపిక చేసే అవార్డులు

1. కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు ఉత్తమ జర్నలిస్టు అవార్డు
నగదు పురస్కారం: రూ.2 లక్షలు
అర్హతలు:జర్నలిజం వృత్తిలో కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగి, వృత్తిపరమైన ప్రతిభను కనబరిచిన పూర్తికాలపు జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న పేరొందిన తెలుగు, ఆంగ్ల వార్తాపత్రికలు లేదా పీరియాడికల్స్ కోసం ఆంధ్రప్రదేశ్‌లో లేదా రాష్ట్రం వెలుపల పనిచేస్తున్న జర్నలిస్టులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.

2. ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డులు
గ్రామీణ జర్నలిజంలో విశేష ప్రతిభ కనబరిచిన ముగ్గురు జర్నలిస్టులకు ప్రముఖ పాత్రికేయుల పేర్లతో మూడు అవార్డులు అందజేస్తారు.



- ఖాసా సుబ్బారావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు
- ముట్నూరి కృష్ణారావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు
- మద్దుకూరి చంద్రశేఖరరావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు

ఒక్కో అవార్డు నగదు పురస్కారం: రూ.1 లక్ష
అర్హతలు:ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న తెలుగు, ఆంగ్ల దినపత్రికల్లో గ్రామీణ ప్రాంతాల్లో కనీసం 3 సంవత్సరాల అనుభవం కలిగిన పాత్రికేయులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. గ్రామీణ రిపోర్టింగ్‌లో విశేష అనుభవం గడించిన మాజీ జర్నలిస్టులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

3. సావిత్రిబాయి పూలే ఉత్తమ మహిళా జర్నలిస్టు అవార్డునగదు పురస్కారం: రూ.1 లక్ష
అర్హతలు:రాష్ట్రంలో వెలువడే తెలుగు, ఆంగ్ల వార్తాపత్రికలు లేదా పీరియాడికల్స్‌లో పనిచేస్తున్న మహిళా రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

4. ఉత్తమ కార్టూనిస్టు అవార్డునగదు పురస్కారం: రూ.1 లక్షఅర్హతలు:ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న తెలుగు, ఆంగ్ల దినపత్రికల్లో పనిచేస్తున్న కార్టూనిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు. కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి.

5. అబుల్ కలాం ఆజాద్ ఉత్తమ ఉర్దూ జర్నలిస్టు అవార్డునగదు పురస్కారం: రూ.1 లక్ష
అర్హతలు:ఉర్దూ పత్రికల్లో జర్నలిస్టుగా పనిచేస్తూ కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఉర్దూ జర్నలిజానికి అందించిన సేవలు, గ్రామీణ ప్రాంతాల సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై చేసిన రిపోర్టింగ్, మొత్తం వృత్తిపరమైన పనితీరును ప్రామాణికంగా తీసుకుని అవార్డు గ్రహీతను ఎంపిక చేస్తారు.

6. ఉత్తమ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అవార్డు
నగదు పురస్కారం: రూ.1 లక్ష
అర్హతలు:కనీసం 5 సంవత్సరాల అనుభవం కలిగి, ఆంధ్రప్రదేశ్‌లో ప్రసారమయ్యే ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లు, కేబుల్ నెట్‌వర్క్‌లలో పనిచేస్తున్న జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు. దూరదర్శన్, రేడియోలో పనిచేస్తున్న జర్నలిస్టులు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

7. ఉత్తమ వీడియో జర్నలిస్టు అవార్డు
నగదు పురస్కారం: రూ.1 లక్ష
అర్హతలు:కనీసం 5 సంవత్సరాల అనుభవం కలిగి, ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లలో పనిచేస్తున్న వీడియో జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు.

దరఖాస్తు విధానం -- ముఖ్య నిబంధనలు

జర్నలిస్టులు తాము పనిచేస్తున్న సంస్థ, ఉద్యోగ వివరాలు, తమ అర్హతలకు సంబంధించిన పూర్తి వివరాలతో వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకోవాలి.

దరఖాస్తుతో పాటు కనీసం 5 వ్యాసాలు, వార్తా కథనాలు, ఫోటోలు, కార్టూన్లు లేదా వీడియో క్లిప్పింగ్స్ జతచేయాలి. అవి 2025 క్యాలెండర్ సంవత్సరంలో (01-01-2025 నుంచి 31-12-2025 వరకు) ప్రచురితమైనవి/ప్రసారమైనవి అయి ఉండాలి.

వ్యాసాలు, వార్తా కథనాలు తదితర ఆర్టికల్స్‌ను ఫోటోకాపీల రూపంలో కూడా దాఖలు చేయవచ్చు.

అవార్డు గ్రహీతల ఎంపికకు సంబంధించి ఎంపిక కమిటీదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు అనుమతించబడవు.

ఏదైనా విభాగంలో తగిన సంఖ్యలో లేదా తగిన ప్రమాణాలతో దరఖాస్తులు అందలేదని కమిటీ భావించినట్లయితే, సంబంధిత అవార్డును ప్రకటించకుండా నిలిపివేసే అధికారం ఎంపిక కమిటీకి ఉంటుంది.

ఉత్తమ జర్నలిస్టు పురస్కారాలకు సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, ఇతర నిబంధనలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలోని మీడియా రిలేషన్స్ వెబ్‌సైట్‌లో పరిశీలించవచ్చు: (https://mediarelations.ap.gov.in/media ) రాజా పెంటపాటీ ట్రైనెట్ అమరావతి

# చలో ఇందిరా పార్క్
# ఇందిరా పార్క్ ధర్నాలో పాల్గొన్న మోత్కూరు మండల బీజేపీ నాయకులు

ట్రై నెట్ న్యూస్, సెప్టెంబరు05:

కాంగ్రెస్ నిర్ణయం భూ యజమానుల పాలిట పెనుశాపం! 22-ఏ ఆంక్షల పేరుతో ప్రజల సొంత భూములను అమ్ముకోలేని పరిస్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురావడం దారుణమని మోత్కూరు మండల బీజేపీ నాయకులు మండిపడ్డారు. అవసరాలకు ఉపయోగపడాల్సిన సొంత భూమిని విక్రయించుకోలేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఇది ప్రజా పాలనా?లేక ప్రజల హక్కులపై ఆంక్షలా?అనికాంగ్రెస్‌ప్రభుత్వాన్నిప్రశ్నించారు.

ప్రజల భూములకు విముక్తి కల్పించాల్సిన ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా మరింత జటిలం చేస్తోందని విమర్శించారు. 22-ఏ సమస్యను తక్షణమే పరిష్కరించి భూ యజమానులకు హక్కులు కల్పించాలి. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి,



మోత్కూరు మండల బీజేపీ అధ్యక్షులు గుధే మధుసూదన్ యాదవ్, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కొంపెల్లి గణేష్, పనకబండ గ్రామ ఉపసర్పంచ్ రాధారపు మల్లేశం, మండల పార్టీ ఉపాధ్యక్షులు లేలెల బాలనరసింహ, గుంటి సతీష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పైళ్ల సతీష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు భీముడి తిరుమల రెడ్డి, బీజేపీ నాయకులు నల్లపోగుల వెంకన్న, కడమంచి సైదులు, ముక్కముల గణేష్, లోతుకుంట ధర్మ, రాధారపు చెందు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన స్థానికులకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించేలా కృషి చేస్తానని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు.






ట్రైనెట్ న్యూస్ , సెప్టెంబర్,5.

అర్హులైన స్థానికులకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించేలా కృషి చేస్తానని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు.శనివారం ఆయన బన్సీలాల్ పేట లోని బండ మైసమ్మ నగర్ లో ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలో పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. తమకు విద్యుత్ మీటర్లు లేవని కొందరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కొంతమంది తమకు ఇండ్లు రాలేదని విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన వసతులు, సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ముఖ్యమంత్రి గా కేసీఆర్ అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఇంకా కొన్ని ఇండ్లు కేటాయించాల్సినవి ఉన్నాయని, వాటిని అర్హులకు ఇవ్వాలని కలెక్టర్ కు లేఖ కూడా వ్రాశామని అన్నారు. అర్హులైన వారికి త్వరగా ఇండ్లు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తమకు తెలియకుండానే షాపులను వేలం వేశారని, కాలనీ వాసులు చెప్పగా, షాపుల ద్వారా వచ్చే అద్దెను కాలనీ నిర్వహణకు ఖర్చు చేయాలనే ఆలోచనతోనే షాపులను నిర్మించినట్లు వివరించారు. త్వరలోనే సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. సమావేశంలో కవాడిగూడా ఐజ పుష్పాలత, ఎలెక్ట్రికల్ ^ాణజు దుర్గ ప్రసాద్, హార్టికల్చర్ అధికారి సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మీపతి, ప్రేమ్, కుమార్ యాదవ్, ఫహీం, రంజిత్, అబ్బాస్, వినయ్, సాయి తదితరులు ఉన్నారు.

ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం

ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్రంగా విమర్శించారు. వెయ్యి రోజుల పాలనలో కాంగ్రెస్ మోసాలపై శనివారం బన్సీలాల్ పేట లోని జబ్బార్ కాంప్లెక్స్ వద్ద నిర్వహించిన ధర్నాలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

# శాంతియుతంగా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించాలి: ఏసీపీ గోపాలకృష్ణ మూర్తి..





బేగంపేట, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 5 :

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణ మూర్తి నిర్వాహకులకు సూచించారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి, డీసీపీ శ్రీధర్ ఐపీఎస్ సూచనల మేరకు బేగంపేట పోలీసుల ఆధ్వర్యంలో ఉత్సవాల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సుమారు 300 మంది వినాయక మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. మండపాల ఏర్పాటుకు సంబంధించిన సమాచారాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ లేదా మల్కాజిగిరి పోలీస్ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ముందుగానే అందించాలని సూచించారు. విద్యుత్, అగ్నిమాపక, పురపాలక శాఖల నుంచి అవసరమైన అనుమతులు పొందడంతో పాటు మండపాల ముఖ్య నిర్వాహకుల పేర్లు, ఫోన్ నంబర్లను పోలీసులకు నమోదు చేయాలన్నారు. ప్రధాన రహదారులు, రద్దీ కూడళ్లలో ట్రాఫిక్, పాదచారులకు ఇబ్బంది కలగకుండా మండపాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. మండపాల వద్ద ఇసుక బకెట్లు, నీరు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు అందుబాటులో ఉంచాలని, రాత్రివేళల్లో కనీసం ఇద్దరు వాలంటీర్లు ఉండేలా చూడాలని సూచించారు. భద్రత కోసం సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. లౌడ్‌స్పీకర్లను నిబంధనల మేరకే వినియోగించాలని, డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదన్నారు. మండపాల వద్ద భక్తి గీతాలు మాత్రమే ప్రసారం చేయాలని స్పష్టం చేశారు. నిమజ్జనం రోజు, సమయం, వాహనం, ఊరేగింపు రూట్ వివరాలను ముందుగానే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొనడం, అల్లర్లు చేయడం, ఇతర మతాలు, వర్గాల మనోభావాలను దెబ్బతీసే నినాదాలు, ఫ్లెక్సీల ఏర్పాటును పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించినా, అత్యవసర పరిస్థితుల్లో 100, 112కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమావేశంలో బేగంపేట ఇన్‌స్పెక్టర్ సైదులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫస్ట్ మైల్, లాస్ట్ మైల్ కనెక్టివిటీపై ఆటో, క్యాబ్ సంఘాల జేఏసీ ఆగ్రహం..

## ఆర్టీసీ భవన్‌లో చర్చలు రసాభాస.. సమావేశాన్ని బహిష్కరించిన పలు కార్మిక సంఘాలు..

ముషీరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 5 :



ఫస్ట్ మైల్, లాస్ట్ మైల్ కనెక్టివిటీ పేరుతో ఆర్టీసీ, మెట్రో సేవలకు ఆటోలు, క్యాబ్‌లను అనుసంధానం చేసే ప్రతిపాదనను ఆటో, యాప్ ఆధారిత రవాణా సంఘాల జేఏసీ తీవ్రంగా వ్యతిరేకించింది. శనివారం ఆర్టీసీ భవన్‌లో రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, మీసేవ కమిషనర్ రవికిరణ్ లతో జరిగిన సమావేశంలో దీనిపై వాగ్వాదం చోటుచేసుకుంది. మీసేవ ద్వారా ఒకే టికెట్‌తో బస్సు, మెట్రో, ఆటోలో ప్రయాణించే విధానాన్ని ఆర్టీసీ ఎండీ ప్రతిపాదించగా, రవాణా శాఖ కమిషనర్ దాని వివరాలను వెల్లడించారు. అయితే జేఏసీ నాయకుడు రవిశంకర్ మాట్లాడుతూ.. ఆగస్టు 23న రవాణా శాఖ మంత్రి, కమిషనర్‌తో జరిగిన చర్చల్లో ఆర్టీసీలో ఆటో కనెక్టివిటీ ప్రతిపాదన లేదని లిఖితపూర్వకంగా తెలిపి, ఇప్పుడు ప్రతిపాదన ఎలా వచ్చిందని ప్రశ్నించారు. ఆటో డ్రైవర్ల జీవనోపాధి విషయంలో మూడో వ్యవస్థ మధ్యవర్తిత్వం అవసరం లేదని స్పష్టం చేశారు.జేఏసీ నాయకులు మారయ్య, వెంకటేశం మాట్లాడుతూ ఆటో మీటర్ ఛార్జీల పెంపు, సంక్షేమ బోర్డు జీఓపై చర్చించాల్సి ఉండగా కనెక్టివిటీపై సమావేశం నిర్వహించడం సరికాదన్నారు. ఓలా, ఊబర్, ర్యాపిడో వైట్‌ప్లేట్ బైక్‌లను సీజ్ చేయాలని మల్లేష్ గౌడ్, ప్రవీణ్ సలీం డిమాండ్ చేశారు. ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని నిరసిస్తూ బీఎంఎస్, బీఆర్‌టీయూ, ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ, టీయూసీఐ, ఐఎఫ్‌టీయూ, బీఆర్ఎస్ నాయకులు సమావేశాన్ని బహిష్కరించారు. అనంతరం జేఏసీ నేతలు ధర్నా నిర్వహించారు. సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆటో, ప్రైవేట్ రవాణా కార్మికుల సమ్మె చేపడతామని జేఏసీ నేతలు హెచ్చరించారు

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం -- ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు

ఐ. పోలవరం. ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 5 :



ప్రజా సంస్థల పరిష్కారమే లక్ష్యంగా పి జి ఆర్ ఎస్ లో ప్రజల వినతులు ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు. శనివారం మురమళ్ళలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక, మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలపై వినతిపత్రాలనుప్రభుత్వవిప్,ముమ్మిడివరంశాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు కి అందజేశారు.అర్జీదారుల సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు వెంటనే పరిష్కరించగల అంశాలపై సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిగిలిన సమస్యలను సంబంధిత శాఖల ద్వారా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

అదేవిధంగా, మరికొన్ని సమస్యలను పీజీఆర్ఎస్ పోర్టల్‌లో నమోదు చేసి నిరంతరం పర్యవేక్షించాలని కార్యాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు వారి సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు తెలిపారు.

# హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద AI డేటా సెంటర్

## రూ.70 వేల కోట్ల పెట్టుబడి -- 7 వేల మందికి ఉద్యోగాలు

**టీసీఎస్ --హైపర్? వాల్ట్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం**





హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 5:

హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద (ఏఐ) డేటా సెంటర్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనున్నట్లు టీసీఎస్? అనుబంధ సంస్థ హైపర్ వాల్ట్ ప్రకటించింది.

అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. టీసీఎస్? ప్రతినిధుల బృందం ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డితో శనివారం సచివాలయంలో సమావేశమైంది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మంత్రులు ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,

టీసీఎస్? సీఈఓ కె. కృతివాసన్, సీఓఓ ఆర్తి సుబ్రమణియన్, హైపర్? వాల్ట్ ప్రెసిడెంట్ వి. రాజన్న, హైపర్? వాల్ట్ సీఈఓ, ఎండీ దీపేష్ నందా అమెరికా నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఒపెన్ ఏఐ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ఉదయ్ రుద్రరాజు,

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రభుత్వ సలహాదారు కె. రామకృష్ణారావు, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ బి. అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ ఎండీ కె. శశాంక, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణాదిత్య, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ నిఖిల్ చక్రవర్తి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో 250 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో 1 గిగావాట్ (1,000 మెగావాట్లు) సామర్థ్యంతో ఈ అత్యాధునిక ఏఐ డేటా సెంటర్ క్యాంపస్‌ను అభివృద్ధి చేయనున్నారు. హైపర్? వాల్ట్ తో పాటు భాగస్వామ్య సంస్థలు ఈ ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణకు దాదాపు రూ.70 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నాయి. ఈ ప్రాజెక్టుతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 7 వేల ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఏఐ కంపెనీలు, హైపర్‌స్కేలర్లు, గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్‌కు అవసరమైన భారీ కంప్యూటింగ్ మౌలిక వసతులను ఈ క్యాంపస్ అందించనుంది.

అధిక సామర్థ్యమున్న కంప్యూటింగ్ వ్యవస్థలు, లిక్విడ్ కూలింగ్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దనున్నారు.

దేశంలోని అత్యంత అధునాతన, అతిపెద్ద ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్యాంపస్‌లలో ఇది ఒకటిగా నిలవనుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణకే కాకుండా దేశానికి ఇది చారిత్రాత్మక ప్రాజెక్టు అని అన్నారు.ఏఐ విప్లవంలో హైదరాబాద్ ప్రపంచస్థాయిలో అగ్రగామిగా ఎదుగుతోందని అభిప్రాయపడ్డారు.

ఏఐ మోడల్స్, కంప్యూటింగ్ సామర్థ్యం భవిష్యత్తులో కీలక ప్రజా మౌలిక వసతులుగా మారనున్న తరుణంలో ఆ సామర్థ్యం తెలంగాణలోనే అందుబాటులో ఉండటం రాష్ట్రానికి గొప్ప ప్రయోజనమని అన్నారు.

తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన టీసీఎస్ ప్రతినిధులను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. ప్రభుత్వం తరపున తగిన సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారు. టీసీఎస్? తీసుకున్న ఈ నిర్ణయంతో తన కల నెరవేరిందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఆశించిన విధంగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి బలమైన పునాది పడిందని అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్-2047 ప్రకారం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని సాధించే దిశగా ఈ ప్రాజెక్టు కీలక ముందడుగు అని అభివర్ణించారు. ఈ భారీ పెట్టుబడి ద్వారా ఏఐ, డేటా సెంటర్ల రంగంతో పాటు విద్యుత్, కూలింగ్, నెట్‌వర్కింగ్, నిర్మాణం, ఇంజినీరింగ్, ఆపరేషన్స్ వంటి అనుబంధ రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయి.

పర్యావరణానికి అనుకూలంగా గ్రీన్ ఎనర్జీ, వాటర్-న్యూట్రల్ డిజైన్‌తో ఈ క్యాంపస్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన చర్చలకు 2026 జనవరిలో దావోస్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ మధ్య జరిగిన సమావేశం నాంది పలికింది.

అనంతరం రాష్ట్ర ప్రభుత్వం, టీసీఎస్ ప్రతినిధులతో పలుమార్లు చర్చలు జరిపి కొద్ది నెలల్లోనే ప్రాజెక్టును కార్యరూపంలోకి తీసుకొచ్చాయి. దేశంలోని మరో ఐదు రాష్ట్రాల నుంచి పోటీ ఉన్నప్పటికీ తెలంగాణ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును సాధించింది. ఈ ప్రాజెక్టుతో హైదరాబాద్‌ను గ్లోబల్ ఏఐ, డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యం మరింత చేరువైంది.

# కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని మాజీమంత్రి, అసెంబ్లీలో బిఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,సెప్టెంబర్,5.






. శనివారం పద్మారావు నగర్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఫీజు రీ యంబర్స్ మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని విద్యార్థులతో నిర్వహించిన భారీ ర్యాలీ లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. పద్మారావు నగర్ లోని వ్రా కాలేజీ నుండి ఎన్ టి ఆర్ విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీ లో వివిధ కాలేజీ లకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 12 వేల కోట్ల రూపాయల ఫీజు రీ యంబర్స్ మెంట్ బకాయిలను చెల్లించకుండా లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ చర్యల వల్ల విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా మానసిక వత్తిడులకు గురవుతున్నారని అన్నారు. చదువు పూర్తయిన ప్పటికీ ఫీజు రీ యంబర్స్ మెంట్ ను ప్రభుత్వం చెల్లించని కారణంగా విద్యా సంస్థల యాజమాన్యాలు సర్టిఫికెట్ లను ఇవ్వడం లేదని, దీంతో విద్యార్థులు పై చదువులకు వెళ్లలేకపోతున్నారని వివరించారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులకు ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశం తో స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి ఫీజు రీ యంబర్స్ మెంట్ ను తీసుకొచ్చారని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం సకాలంలో ఫీజు రీ యంబర్స్ మెంట్ లను చెల్లించి విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చూసిందని చెప్పారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు విదేశాలలో ఉన్నత విద్యను చేసేందుకు కేసీఆర్ ప్రభుత్వం ఓవర్సీస్ కార్యక్రమం క్రింద ఒక్కో విద్యార్థికి 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. దీంతో అనేకమంది విద్యార్థులు చదువును మధ్యలోనే నిలిపివేయాల్సిన పరిస్థితులు వచ్చాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి వలనే లక్షలాది మంది విద్యార్థులు రోడ్లపైకి వచ్చారని అన్నారు. ఎన్నికల ముందు ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు అయినా అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం లో చేపట్టిన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రిబ్బన్ లు కట్ చేస్తూ తమ ప్రభుత్వం గొప్పలుగా చెప్పుకోవడాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. సనత్ నగర్ టిమ్స్ హాస్పిటల్ తమ ప్రభుత్వ హయాంలో పనులు చేపట్టి 60 శాతం పనులు జరిగిన విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. ముసారాంబాగ్ బ్రిడ్జి, సైదాబాద్ బ్రిడ్జి కేసీఆర్ ప్రభుత్వం లో పనులు ప్రారంభించామని చెప్పారు. కానీ తమ ప్రభుత్వమే నిర్మించిందని సాక్షాత్తు ముఖ్యమంత్రి పచ్చి అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ని పాలిటెక్నిక్ కాలేజీల ఆస్తులపై కన్నేసిన ముఖ్యమంత్రి వాటిని ప్రయివేట్ వ్యక్తులు, సంస్థలకు దారాదత్తం చేయాలని కుట్రలు చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ 97 తో పాలిటెక్నిక్ విద్య భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారనున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పాలిటెక్నిక్ కాలేజీలను ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్యం తో నడిచే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కి అనుసంధానం చేయాలని చూస్తున్నారని అన్నారు. జిఓ97 ను వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేయడమే కాకుండా వెయ్యి రోజుల పాలనలో బ్రహ్మాండమైన అభివృద్ధి చేశామని సిగ్గు లేకుండా ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. మీ దోపిడీ, అవినీతి పై మీ పార్టీ నాయకులు, మంత్రులు విమర్శిస్తున్నారని, ప్రజాపాలన అని ఎలా చెప్పుకుంటారని ప్రశ్నించారు. పాలన చేతగాక మీ అంతర్గత కుమ్ములాటలతో ఢిల్లీలో రాష్ట్ర పరువును తీస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థినీలకు స్కూటీలు ఇస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని, వికలాంగుల పెన్షన్ ను ఇస్తామని మేనిఫెస్టో లో ప్రకటించలేదా అని ప్రశ్నించారు. బూతు మాటలు మాని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వం పై బిఆర్ఎస్ ప్రజల పక్షాన అసెంబ్లీ లో, బయట పోరాడతామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై విసిగిపోయారని, మీ ప్రభుత్వం దిగిపోయే రోజులు దగ్గరలోనే ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మారావు నగర్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, అంబులెన్స్ సురేష్, వెంకటరమణ, మహేందర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, కొత్తూరు వెంకట్, అశ్విన్, జగ్గయ్య, రవి, ముక్కా శ్రీనివాస్, శ్రీనివాస్, అనిత, నాగలక్ష్మి,

# సీఎం సహాయ నిధిని చెక్కు అందజేత టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 5 :

సీఎం సహాయనిధి పేదల పాలిట వరమని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ పేర్కొన్నారు.శనివారం పెద్దాపురం మండలం దివిలి గ్రామం సీఎం సహాయ నిధిని చెక్కును బాధితులు ఇంటికి తీసుకువెళ్లి రంగనాగ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రభుత్వం అందజేసే సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొత్తెం కోటి మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

**నెల్లూరు సీటీ ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 5:**

డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డి మరియు పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉదయం నెల్లూరు పోస్టల్ కాలనీ లోని హరినారాయణ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం నందు మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులను సత్కారించడం జరిగింది. ఈసందర్భంగా కంచి డోమినిక్ రెడ్డి, డాక్టర్ చీదరాల చెన్నయ్య, చంద్రాయుడు లను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డి, కె.మురళీమోహన్ రాజు, జబి.గురుమూర్తి, డాక్టర్ గుంజి నరసింహారావు, పాయసం



వెంకటేశ్వర రావు, నెల్లూరు సుధాకర్ రెడ్డి, ఎ.జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# నాచారం నుండి ఉప్పల్ వెళ్ళే వాహనాలకు ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయాలి

## -- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**హైదరాబాద్,నాచారం, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 5:**

నాచారం నుంచి ఉప్పల్ వైపు వెళ్లే వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని హబ్సిగూడ చౌరస్తాలో ప్రత్యేక ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. ఈ మేరకు ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని కలిసి సమస్యను వివరించారు. నాచారం నుంచి ఉప్పల్, తార్నాక వైపు నిత్యం పెద్ద సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో హబ్సిగూడ చౌరస్తా వద్ద తీవ్ర ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతోందని ఎమ్మెల్యే తెలిపారు. సిగ్నల్ వద్ద వాహనదారులు 10 నుంచి 12 నిమిషాల వరకు వేచి ఉండాల్సి వస్తోందన్నారు. రద్దీ సమయాల్లో హబ్సిగూడ నుంచి హెచ్ఎంటీ నగర్ కమాన్ వరకు వాహనాలు బారులు తీరుతున్నాయని పేర్కొన్నారు. ఉప్పల్ వైపు వెళ్లే వాహనాలకు ప్రత్యేక ఫ్రీ లెఫ్ట్ లేకపోవడం వల్ల సిగ్నల్ కోసం వేచి ఉండాల్సి వస్తోందన్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఫ్రీ లెఫ్ట్‌కు అవసరమైన మేర రహదారిని విస్తరించాలని కోరారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఫ్రీ లెఫ్ట్‌లు ఆక్రమణలకు గురైనట్లు తమ దృష్టికి వచ్చిందని, వాటిని పరిశీలించి ఆక్రమణలు తొలగించి వాహనదారులకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు.
ఎమ్మెల్యే విజ్ఞప్తిపై కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి సానుకూలంగా స్పందించి, త్వరలో నియోజకవర్గంలోని ఫ్రీ లెఫ్ట్‌లను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, విఠల్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# హమారా ప్రసాద్‌పై ఓయూ పీఎస్ లో ఫిర్యాదు చేసిన ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్

**హైదరాబాద్,ఓయూ,ట్రై నెట్ న్యూస్, సెప్టెంబర్05**

హమారా ప్రసాద్ రచించిన 'కల్పిత నాయకుడు' పుస్తకంలోని అంశాలపై దక్షిణ జనతా పార్టీ జాతీయ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్‌కుమార్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వ్యక్తిత్వాన్ని, సామాజిక సేవలను కించపరిచే విధంగా పుస్తకంలో అంశాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారం వెనుక ఆర్ఎస్ఎస్, బీజేపీ కుట్ర ఉందని విమర్శించారు.
ఈ మేరకు గాలి వినోద్‌కుమార్ ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్‌లో హమారా ప్రసాద్‌పై ఫిర్యాదు చేశారు. పుస్తకంలోని అంశాలను సమగ్రంగా పరిశీలించి, అభ్యంతరకరమైన విషయాలపై విచారణ చేపట్టాలని పోలీసులను కోరారు. జాతీయ నాయకుడు అంబేద్కర్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా, సమాజంలో విభేదాలు సృష్టించేలా వ్యాఖ్యలు లేదా రచనలు ఉంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించడంతో పాటు సామాజిక అసమానతలు, కుల వివక్షకు వ్యతిరేకంగా



జీవితాంతం పోరాడారని గాలి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. అలాంటి మహనీయుడి చరిత్రను వక్రీకరించడం, ప్రజల్లో అపోహలు కలిగించే ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు. 'కల్పిత నాయకుడు' పుస్తకంలోని అంశాలపై సమగ్ర విచారణ జరిపి, అభ్యంతరకర విషయాలు ఉన్నట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నేతలు దర్శన్, ఉదయ్, నవీన్ లతో పాటు డిజెపి నేతలు పాల్గొన్నారు

# వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రజా పాలన.. లాలాపేటలో కాంగ్రెస్ శ్రేణుల సందడి..

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం: అమర్నాథ్ గౌడ్..





**తార్నాక, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 5 :**

టీపీసీసీ, డీసీసీ నాయకులు, సికింద్రాబాద్ ఇంచార్జ్, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా లాలాపేటలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. టీపీసీసీ సెక్రెటరీ అమర్నాథ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమర్నాథ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడంతో పాటు, హామీల్లో ప్రస్తావించని మరికొన్ని సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రభుత్వం చేపడుతోందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు, తీసుకున్న తప్పుడు నిర్ణయాల ప్రభావాన్ని ప్రజల దృష్టి నుంచి మళ్లించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై ఆ పార్టీ నాయకులు విమర్శలు చేస్తున్నారని అమర్నాథ్ గౌడ్ ఆరోపించారు. విమర్శలకు మాటలతో కాకుండా సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులతోనే సమాధానం ఇస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో నమ్మకం మరింత బలపడుతోందని అన్నారు. కార్యక్రమంలో అనిరుధ్, శేఖర్, బాబా అశోక్, రాజు, ప్రసాద్, శివ సుధాకర్, శైలేందర్, అన్వర్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విక్టరీ విజన్ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 5 :**

శంఖవరం మండలం కత్తిపూడి విక్టరీ విజన్ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో గురుపూజోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులు సంబంధిత బోధన టీచర్లను పూలమాలలు వేసి, శాలువాలుతో, అందమైన జ్ఞాపికను అందించి ఉపాధ్యాయులు పట్ల వారికున్న అభిమానాన్ని చూపించడం జరిగింది. ఉపాధ్యాయులు విద్యార్థులు పట్ల, వారి భవిష్యత్తు కోసం ఎంతో కృషి చేస్తున్నారని, అలాంటి గురు దేవుళ్లను సన్మానించుకునే అవకాశం ఈ గురుపూజోత్సవం నాడు మాకు దక్కిందని విద్యార్థులు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో ఉండాలని కోరారు. కాలేజీ యాజమాన్యం వారు రిటైర్డ్ ఉపాధ్యాయులు జక్కల నూకరాజు మాస్టర్ ని ప్రత్యేకంగా సన్మానించి, గౌరవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి డైరెక్టర్, విక్టరీ



విజన్ ఒకేషనల్ జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ గుడాల రామకృష్ణ, సెక్రటరీ గుడాల ఎస్.రాజ్ కిరణ్, డైరెక్టర్ గుడాల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ దడాల బాలసుబ్రహ్మణ్యం, లెక్చలర్లు సాంబశివ, మౌనిక, దుర్గాప్రసాద్, శ్రీరామ్, పార్థసారధి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై ఓయూ లో బీఆర్ఎస్వీ నిరసన

**హైదరాబాద్,ఉస్మానియా యూనివర్సిటీ, ట్రైనెట్ న్యూస్ సెప్టెంబరు 5:**

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపిస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎన్‌సీసీ గేట్ వద్ద చేపట్టిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ మాట్లాడుతూ.. "1000 రోజులు.. 1000 దరిద్రాలుగా పాలన సాగుతోంది" అని విమర్శించారు.జాబ్ క్యాలెండర్ జాబ్‌లెస్ క్యాలెండర్‌గా మారిందని, రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి సంబంధించిన ఊసే లేదని ఆరోపించారు.



రాజీవ్ యువ వికాసం అమలు కు నోచుకోలేదన్నారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందడం లేదని, విద్యాదీవెన పథకం హామీగానే మిగిలిందని విమర్శించారు. మహిళా విద్యార్థులకు ఇస్తామన్న స్కూటీల పంపిణీపై కూడా స్పష్టత లేదన్నారు.
విద్యాశాఖకు 15 శాతం బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి కనీసం ఏడు శాతం కూడా కేటాయించడం లేదని దశరథ్ ఆరోపించారు. 'మాట్లాడితే కేసులు.. కొట్లాడితే జైళ్లు" అన్న చందంగా కాంగ్రెస్ పాలన సాగుతోందని విమర్శించారు.
విద్యార్థుల హక్కులు, యువత భవిష్యత్తు, మహిళా విద్యార్థుల గౌరవం కోసం ప్రశ్నించే గొంతుకగా బీఆర్ఎస్వీ పోరాటం కొనసాగిస్తుందని దశరథ్ స్పష్టం చేశారు.

# ఏపీ పెన్షనర్ల ఆరోగ్య సేవల సమన్వయ సమావేశం

**హైదరాబాద్, సెప్టెంబర్ 5 (ట్రైనెట్ న్యూస్):**

అసోసియేషన్ ఫర్ ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ సెటిల్డ్ ఎట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో "ఏపీ పెన్షనర్స్ హెల్త్ సర్వీసెస్ కోఆర్డినేషన్ మీటింగ్" శనివారం చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన మందిరంలో నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగిన ఈ సమావేశంలో పెన్షనర్లకు అందుతున్న ఆరోగ్య సేవలు, వైద్య సదుపాయాలు, వాటి సమన్వయం తదితర అంశాలపై చర్చించారు.
ఈ కార్యక్రమానికి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ డీజీఎం కె. సుధాకర్ రెడ్డి, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల జిల్లా కోఆర్డినేటర్ డా. టి. రంగస్వామి రెడ్డి, ప్రైమ్9 టీవీ ఛానల్



సీఈఓ పి. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.
కార్పొరేట్ ఆసుపత్రులకు చెందిన మార్కెటింగ్ విభాగాల ప్రతినిధులు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. గౌరవ అతిథిగా ఈజీలైఫ్ మొబిలిటీ ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు, డైరెక్టర్ డా. హిమ బిందు నల్లూరి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వ వైద్య పథకాలు, కార్పొరేట్ ఆసుపత్రుల సహకారం, వైద్య సేవల



వినియోగంలో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై సమావేశంలో చర్చించారు. పెన్షనర్ల ఆరోగ్య భద్రతకు సంబంధించి సంబంధిత సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని వక్తలు ప్రస్తావించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కె. నళినీ మోహన్ కుమార్, ప్రధాన కార్యదర్శి టి.ఎం.బి. బుచ్చిరాజు, కార్యవర్గ సభ్యులు, పెన్షనర్లు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గత కొంత కాలంగా పెండింగ్ బకాయిలు పై ఆందోళన చేస్తున్న ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు

## ముఖ్య మంత్రితో జరిపిన చర్చలు సఫలీకృతం కావడంతో సంతోషం వ్యక్తం చేసిన ఉద్యోగ సంఘాలు.

**(బై రాజా పెంట పాటీ బ్యూరో చీఫ్ ఏపీ)**

అమరావతి సెప్టెంబర్ 5 ట్రై నెట్ (ఏపీ)
ఉద్యోగులు ప్రభుత్వంలో అంతర్భాగమని, వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొంటూ, ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించడానికి ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు ఈరోజు పలు కీలక నిర్ణయాలను ప్రకటించారు.
ముఖ్యమంత్రి ఈరోజు ఉద్యోగుల సంఘాల నాయకులతో చర్చలు జరిపి పలు నిర్ణయాలను ప్రకటించారు. ఈ ప్రకటనలపై ఉద్యోగుల సంఘాల నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు.
12వ వేతన సవరణ కమిషన్ (పీఆర్సీ) ఏర్పాటుకు అంగీకారం. అక్టోబర్ 1, 2026 నుండి పెండింగ్‌లో ఉన్న రెండు కరువు భత్యాల (డీఏ) చెల్లింపు.
జూలై 1, 2024 మరియు జనవరి 1, 2025



నుండి రావలసిన డీఏల విడుదల. 2022 సంవత్సరానికి సంబంధించిన సరెండర్ లీవ్ మొత్తాన్ని రాబోయే సంక్రాంతి నాటికి ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయడానికి ఒప్పందం.
రాబోయే దసరా పండుగ సందర్భంగా పోలీసు సిబ్బందికి ఒక అదనపు సరెండర్ లీవ్ చెల్లింపు.
జనవరి 2027 నుండి అదనపు పెన్షన్ మొత్తాన్ని అమలు చేయడం.
70 ఏళ్లు పైబడిన పెన్షనర్లు అదనంగా 10 శాతం పెన్షన్ పొందుతారు, అదే సమయంలో 75 ఏళ్లు పైబడిన వారు అదనంగా 15 శాతం పొందుతారు.
ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) క్రమబద్ధీకరించబడుతుంది. వచ్చే నెల నుండి, ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్‌కు నెలవారీ చెల్లింపులు చేస్తుంది.
ముఖ్యమంత్రి ప్రకటించిన ఈ నిర్ణయాల వల్ల ప్రభుత్వ ఖజానాపై ఏటా రూ. 2,880 కోట్ల అదనపు భారం పడుతుంది. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి ఆచరణాత్మక చర్యలు తీసుకుంటూనే, వారి సంక్షేమం మరియు శ్రేయస్సు కోసం ప్రభుత్వం కృషి కొనసాగిస్తుందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. ఉద్యోగుల సంఘాల నాయకులతో చర్చలు జరిపి పలు నిర్ణయాలపై ఉద్యోగుల సంఘాల నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు. రాజా పెంట పాటీ అమరావతి ఏపీ


# ఎస్సీ/ఎస్టీ (అత్యాచారాల నివారణ) చట్టం కేసులలో

## చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా, నేరాలకు పాల్పడిన వారికి శిక్ష పడేలా వ్యవస్థ పనిచేయాలి -

**క్షేత్రస్థాయిలో ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకుని, పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలి - ముఖ్య మంత్రీ ఆదేశాలు.**

**అమరావతి సెప్టెంబర్ 5 ట్రై నెట్ (ఏపీ)**

ఎస్సీ/ఎస్టీ (అత్యాచారాల నివారణ) చట్టం కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, దోషులకు వీలైనంత త్వరగా శిక్ష పడేలా చూడాలని ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా, నేరాలకు పాల్పడిన వారికి సక్రమంగా శిక్ష పడేలా వ్యవస్థ పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.
ఎస్సీ/ఎస్టీ (అత్యాచారాల నివారణ) చట్టం అమలు, ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై ముఖ్యమంత్రి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారుల కమిటీ నేడు ముఖ్యమంత్రిక్యాంప్‌కార్యాలయంలోసమావేశమైం ది.గుంటూరు, అనంతపురం, తూర్పు గోదావరి, ప్రకాశం జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీలపై నమోదవుతున్న అధిక సంఖ్యలోని అఘాయిత్య కేసులపై ప్రత్యేక అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి



పిలుపునిచ్చారు.
ఇంకా పెండింగ్‌లో ఉన్న 131 జిల్లా స్థాయి సమావేశాలపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకుని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన వారిని ఆదేశించారు.
జస్టిస్ పున్నయ్య కమిషన్ తన నివేదికను సమర్పించి రెండున్నర దశాబ్దాలు గడిచిన నేపథ్యంలో, ఆనాటి పరిస్థితులు, అప్పటి నుంచి వచ్చిన మార్పులపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.
ఎస్సీ, ఎస్టీ వర్గాల విద్యార్థుల విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఐఐటీలు, ఐఐఎంల వంటి ప్రతిష్టాత్మక సంస్థలలో ప్రవేశానికి పోటీపడేలా వారిని సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు.
ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా ఖర్చు చేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. పీ4, ఎంబీకే 10-20 వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా ఎస్సీ, ఎస్టీల జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరచవచ్చని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన వర్గాల ఆదాయాలను పెంచడానికి కాఫీ, అటవీ ఉత్పత్తుల వంటి వాణిజ్య పంటల ద్వారా అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన వివరించారు.
ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల వసతి గృహాలలో నెట్ జీరో విధానాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మంత్రులు డి.బి.వి. స్వామి, వి. అనిత, జి. సంధ్యారాణి, ఎంపీలు కృష్ణ ప్రసాద్, డి. ప్రసాద్, ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు హాజరయ్యారు.
రాజా పెంట పాటీ అమరావతి ఏపీ

# "మహిళలు శక్తి స్వరూపిణిలు- నవశక్తులు మాలోనే""

## అనే థీమ్ తో రాబోవు దసరాకు మహిళా సాంస్కృతి కోత్సవాలు అక్టోబర్ 4వ రాజమండ్రి ఆర్ట్స్ కళాశాలలో నిర్వహణకు భారీ ఏర్పాట్ల.

**ఈ సదర్భంగా గోడ పత్రికను ఆవిష్కరించినఆర్ ఐ ఓ శారద**
**(బై రాజా పెంట పాటీ బ్యూరో చీఫ్ ఏపీ)**

**అమరావతి సెప్టెంబర్ 5 ట్రై నెట్ (ఏపీ)**

మహిళలకు ప్రత్యేకంగా సాంస్కృతి కోత్సవాలు నిర్వహించడం మంచి నిర్ణయం అని ఆమె అన్నారు. అమ్మాయిలు మహిళలలో అనేక రకాల ప్రతిభా పాటవాలు ఉన్నాయని, వాటిని ప్రదర్శించడానికి తరుణీ తరంగిణి లాంటి వేదికలు ఉపయోగపడతాయని ఆమె అన్నారు.
ఈ సందర్భంగా జరిగే సాంస్కృతిక కార్యక్రమాలలో కాలేజీ విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఇలాంటి వేదికలను ఉపయోగించుకోవాలని అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమం నిర్వాహకులు పి తులసి మాట్లాడుతూ ఈ మహిళా ఉత్సవాలకు తరుణీ తరంగిణీ సెలబ్రేటింగ్ హెర్ పవర్ గ్రేస్ అండ్



గ్లోరీ అనే ట్యాగ్ లైన్ పెట్టామని "Celebrating Her Power, Grace & Glory అంటే కేవలం మహిళను పొగడటం కాదు --- ఆమె శక్తిని గుర్తించి, ఆమె వ్యక్తిత్వాన్ని గౌరవించి, ఆమె విజయాలను సంబరంగా జరుపుకోవడం అనే విస్తృతమైన భావం ఇందులో ఇమిడి ఉందని ఆమె తెలిపారు. "
"మేము ఆధునిక మహిళలం నవదుర్గలం మేము నవశక్తులు మాలోనే"" అనే థీమ్ తో ఈ దసరాకు మహిళా సాంస్కృతి కోత్సవాలు అక్టోబర్ 4వతారీఖున ఆర్ట్స్ కళాశాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జరిగే సాంస్కృతిక కార్యక్రమాలలో అమ్మాయిలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు.
రాజా పెంటపాటీ ట్రై నెట్ అమరావతి ఏపీ

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..

ఆదివారం ,సెప్టెంబర్,06, 2026
www.trinetnews.com

## గీతాలయ ఆర్ట్స్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు




**హైదరాబాద్, చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ 5 :**
శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ గీతాలయ ఆర్ట్స్ , డా. పిఎస్ రావు నగర్ ఆధ్వర్యంలో తెలుగు సినీ పద్యాలు, లలిత భక్తి గీతాలు, జానపద అంశాలు, అన్నమాచార్య కీర్తనలు శ్రీ త్యాగరాయ గానసభలోనికళా లలిత కళా వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా చింతలపాటి మూర్తి నిర్వహణలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## అక్కినేని నాగేశ్వరరావు, భానుమతి జయంతి సందర్భంగా సంగీత విభావరి




**హైదరాబాద్, సెప్టెంబర్ 5 (ట్రైనెట్ న్యూస్):**
నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు, బహుముఖ ప్రజ్ఞాశాలి భానుమతి రామకృష్ణ జయంతులను పురస్కరించుకునిస్వరమధురికల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "స్వరమధురి 191వ సంగీత విభావరి" కార్యక్రమాన్ని శనివారం చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ కళా సుబ్బారావు కళావేదికలో నిర్వహించారు.సినీ సంగీత రంగానికి అక్కినేని నాగేశ్వరరావు, భానుమతి అందించిన అపూర్వ సేవలను స్మరించుకుంటూ ఈ ప్రత్యేక సంగీత కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అలనాటి సినీ గీతాలనుగాయకులుఆలపించి సంగీతాభిమానులను అలరించారు. అక్కినేని నాగేశ్వరరావుతో నటించిన పలువురు కథానాయికలను స్మరించుకుంటూ ప్రత్యేక ప్రదర్శనను కూడా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి సినీ విజ్ఞాన విశారద, కళారత్న ఎస్.వి. రామారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వరమధురి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. కె.వి. జయకుమార్, కార్యదర్శి సునీల్ ప్రభాకర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు జరిగిన ఈ సంగీత విభావరిలో పలువురు గాయకులు, కళాకారులు, సినీ సంగీతాభిమానులు పాల్గొన్నారు. అక్కినేని నాగేశ్వరరావు, భానుమతి సినీరంగానికి అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

## అలరించిన సినీ సంగీత విభావరి




**హైదరాబాద్, చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ 05:**
జయ సంగీత రాగ మాలిక ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభ, గుండవరపు హనుమంత రావు కళా వేదికలో 'సీజన్ 6' పేరిట సినీ సంగీత విభావరి నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, వ్యాఖ్యాత, గాయకురాలు అయిన త్రివేణి కొమ్మరాజు నిర్వహణలో గాయనీ, గాయకులు ఆనంద్ , మనోహర్, మూర్తి మారుతి, మల్లాది విష్ణు కుమార్ , రవి బాబు, ప్రసాద్, విజయ లక్ష్మి, కార్తికేయ గ లక్ష్మి రాజ్యం ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

## సినీ సంగీత విభావరి



**హైదరాబాద్, చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ 5 :**
సర్గమ్ మెలోడీ మెహఫిల్ సమర్పణలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'ఉన్కే ఖయాల్ ఆయే తో ఆతే చలే గయే' సంగీత విభావరి చిక్కడపల్లి, శ్రీత్యాగరాజ గానసభలోని మారుతి కళా వేదికలో నిర్వహించారు. ప్రముఖ గాయకుడు అర్జన్ సింగ్ నిర్వహణలో గాయనీ గాయకులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

## ఖమ్మంపాడు ఉన్నత ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.



**ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ 05:**
స్వయంపాలన దినోత్సవ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ
సెప్టెంబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మధిర మండలం ఖమ్మంపాడు ఉన్నత ప్రాథమిక పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.భారత మాజీ రాష్ట్రపతి, ఆదర్శ గురువు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో 05.09.26 స్వయంపాలన దినోత్సవాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ, గురువులందరికీ తమ పాఠశాల ఉపాధ్యాయ బృందం తరఫున ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆర్. బ్రహ్మారెడ్డి, ఎం.డి. జమీర్, వి. లక్ష్మారెడ్డి, కె. సునీత, విశ్రాంత ఉపాధ్యాయులు షేక్ మదార్ పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర కీలకం: -చైర్మన్ ఆలూరు రామ్ రెడ్డి

**ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ 5 :**
విజయనగర లా కాలేజీలో టీచర్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఆలూరు రామ్ రెడ్డి మాట్లాడుతూవిద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. గురువులు అందించే విద్య, క్రమశిక్షణ, నైతిక విలువలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు.




**సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం అందరికీ ఆదర్శం**
**-అశోక్ కుమార్ యాదవ్**

దేశానికి విశేష సేవలందించిన మాజీ రాష్ట్రపతి, గొప్ప విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆయన కృషి, అంకితభావం, క్రమశిక్షణ ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అశోక్ పేర్కొన్నారు. మహనీయుల జీవితాల నుంచి విద్యార్థులు స్ఫూర్తి పొంది ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.తల్లిదండ్రులు జీవం పోస్తే.. గురువులు జీవితాన్ని తీర్చిదిద్దుతారరని విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి సరైన దిశానిర్దేశం చేస్తూ మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.గురువుల నుంచి పొందిన జ్ఞానం, క్రమశిక్షణ, నైతిక విలువలు విద్యార్థుల జీవితాంతం మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే ఆత్మవిశ్వాసాన్నిపెంపొందించుకోవాలనిసూచించారు.ప్రతి విద్యార్థిలోనూ ఏదో ఒక ప్రత్యేకమైన ప్రతిభ దాగి ఉంటుందని, దానిని గుర్తించి సరైన మార్గంలో నడిపించడమే గురువుల బాధ్యత అని అశోక్ కుమార్ యాదవ్ అన్నారు. గురువు చెప్పే ఒక్క మంచి మాట కూడా విద్యార్థి జీవితంలో గొప్ప మార్పును తీసుకురాగలదని పేర్కొన్నారు.



విద్యార్థులు తమ గురువులను ఎల్లప్పుడూ గౌరవించాలని, విద్యార్థులు సాధించే విజయమే గురువులకు లభించే నిజమైన గౌరవమని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యతో పాటు మంచి వ్యక్తిత్వం, మానవతా విలువలు పెంపొందించుకోవాలని సూచించారు విద్యార్థులు సమాజం పట్ల బాధ్యత, దేశం పట్ల ప్రేమ, ఇతరుల పట్ల గౌరవం కలిగి ఉండేలా ఎదగాలని అశోక్ కుమార్ యాదవ్ ఆకాంక్షించారు. టీచర్స్ డే సందర్భంగా తనకు విద్యను అందించిన గురువులందరినీస్మరించుకుంటూ,ఉపాధ్యాయులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఆలూరు రామ్ రెడ్డి, కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ రాఘవేంద్ర చారి, వైస్ ప్రిన్సిపల్ ఎం. మహేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయినాథుని దివ్య సన్నిధిలో వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




**ట్రైనెట్ న్యూస్ 05 ఆగస్ట్ 2026**
చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయినాథుని దివ్య సన్నిధిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గోమాతకు శ్రీమంత మహోత్సవం, లక్ష గాజాల పూజ, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించగా, అనంతరం సాయికృష్ణ గోకులంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు. బాలకృష్ణుని ప్రత్యేక అలంకరణ, గోపుల నృత్యాలు, భక్తి గీతాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఈ మహోత్సవంలో చింతపల్లి మండలం మరియు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ సాయినాథుని, బాలకృష్ణుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, యువత, గ్రామ పెద్దలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.






Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136